మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
11-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 222
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : ద్వాదశి మ.11.52 వరకు, నక్షత్రం: పుష్యమి, సా:08.01 వరకు, వర్జ్యం: ఉ.10.25-12.13 వరకు, దుర్ముహూర్తం: మ.03.03-03.52 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.09 వరకు

బై బై భారత్..

వియత్నాం బయల్దేరిన బైడెన్..!

వియత్నాం, సెప్టెంబర్ 10 : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జీ20 సదస్సును ముగించుకొని వియత్నాం బయల్దేరి వెళ్లారు. ఆయన ఆదివారం ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మ గాంధీ సమాధి వద్ద నివాళి అర్పించారు. అనంతరం విమానాశ్రయానికి చేరుకొన్నారు. అక్కడి నుంచి తన ఎయిర్ ఫోర్స్‌వ్యాన్ విమానం లో బయల్దేరి వెళ్లారు. బైడెన్ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌లో తొలిసారి పర్యటించారు. తాజాగా వియత్నాం పర్యటనలో కూడా ఆయన ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఎక్కువ దృష్టి సారించనున్నారు. ఆది, సోమవారాలు ఆయన అక్కడే ఉంటారు. అక్కడి కార్యకలాపాల్లో కూడా ఆయన మాస్క్ ధరించే పాల్గొననున్నారు.

భూకంపానికి 2వేల మంది బలి..

2

మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం!..
శిథిలాల కిందే అనేక మంది

ఢిల్లీ డిక్లరేషన్ సక్సెస్

ముగిసిన జీ20 శిఖరాగ్ర సదస్సు

నవంబర్ చివరి వారంలో జీ21 వర్చువల్ సమావేశం : మోడీ

యునైటెడ్ నేషన్స్‌ను సంస్కరించాలని డిమాండ్

సవాళ్ల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం!..

భారత్ జీ20 ప్రెసిడెన్సీపై ప్రపంచ దేశాలు సంతృప్తి

రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీ సమాధి వద్ద దేశాధినేతల నివాళులు

బ్రెజిల్ చేతికి జీ20 పగ్గాలు..

కూటమి అధ్యక్ష బాధ్యతలు బ్రెజిల్‌కు అప్పగించిన భారత్

సంస్కృత శ్లోకం చదివి, సుత్తి అప్పగించిన మోడీ

వివరాలు.. 2లో

బ్రిటన్‌లో చైనీయుల గూఢచర్యం..!

బ్రిటన్ రహస్య చట్టాల కింద ఇటీవల అక్కడ ఇద్దరు చైనీయులు అరెస్టయినట్లు యూకే మీడియా వెల్లడి

రిషి సునాక్ ఆందోళన

జీ20 సదస్సులో ఈ విషయాన్ని చైనా ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన బ్రిటన్ ప్రధాని

వివరాలు.. 2లో

17న జాతీయ సమైక్యతా దినోత్సవం

1948 దేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజు

రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించాలి

బీఆర్ఎస్ శ్రేణులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

జిల్లాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ

హైదరాబాద్‌లో వేడుకలకు సీఎం కేసీఆర్ హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే?తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, ప్రజలు జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. తెలంగాణ భారత సమాఖ్యలో విలీనమైన 17వ తేదీని జాతీయ సమైక్యత దినోత్సవంగా రాష్ట్ర ప్రజలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్వహించే వేడుకల్లో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించే సంబురాల్లో మంత్రులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఎకడికకడ జాతీయ సమైక్యతా దినోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేండ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దులుగా దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రతి అంశాన్ని రాజకీయం చేసే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు సంబురంగా జరుపుకొనే జాతీయ సమైక్యత దినోత్సవంపై కూడా కొన్ని పార్టీలు రాజకీయ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతి అంశానికి మతాన్ని జోడించి సమాజంలో చిచ్చుపెట్టే విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండాలని ..మిగతా 2లో

చంద్రబాబు.. జైలుకు



45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఫస్ట్ టైమ్

జుడీషియల్ రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్

చంద్రబాబును ఏ37గా పేర్కొన్న సీఐడీ

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితులుగా

ఎనిమిది గంటల పాటు సుదీర్ఘ వాదనలు

సెక్షన్ 409 పైనే ఎక్కువ సేపు ఆర్గ్యుమెంట్స్

బెజవాడ నుంచి భారీ సెక్యూరిటీతో తరలింపు

నేడు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్

14 రోజుల రిమాండ్

తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు విజయవాడలోని ఏసీబీ (థర్డ్ అడిషనల్ సెషన్స్) కోర్టు 14 రోజుల పాటు (ఈ నెల 22 వరకు) జ్యూడీషియల్ రిమాండ్ విధించింది. తీర్పు రావడంతోనే ఆయనను భారీ పోలీసు భద్రత నడుమ విజయవాడ నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. జడ్ ప్లస్ కేటగిరీ భద్రతతో ఉన్నందున ఆయనను సబ్ జైలుకు బదులుగా సెంట్రల్ జైలుకు తరించాల్సి వచ్చింది. నాలుగున్నర దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నప్పటికీ ఫస్ట్ ఆయన జైలుకు వెళ్లారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ప్రజాధనం దుర్వినియోగమైనట్లు జీఎస్టీ దర్యాప్తు వివరాల ఆధారంగా కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ, సీఐడీ విభాగాలు చంద్రబాబును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జుడీషియల్ రిమాండ్ విధించారు.

వివరాలు.. 2లో



ఢిల్లీ డిక్లరేషన్ వెనుక భారీ కసరత్తు

200 గంటలు.. 300 సమావేశాలు.. 15 ముసాయిదాలు..

20 సదస్సు సక్సెస్ వెనుక 'సూపర్ మ్యాన్' అమితాబ్..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 : జీ20 శిఖరాగ్ర సదస్సులో నేతల మధ్య కుదిరిన ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం సాధించడానికి భారత దౌత్యవేత్తల బృందం విశేష కృషి చేసినట్లు షెర్పా అమితాబ్ కాంత్ ఆదివారం తెలిపారు. దాదాపు 200 గంటల పాటు నిరంతర చర్చలు జరిపినట్లు వెల్లడించారు. అదనపు కార్యదర్శులైన ..మిగతా 2లో

సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

జర్నలిస్టుల పక్షపాతి సీఎం కేసీఆర్.. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 10, (మనం ప్రతినిధి): సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు ..మిగతా 2లో

వివరాలు.. 2లో



ప్రజాస్వామ్య తెలంగాణ కావాలి

అందుకు సహకరించండి: బండి సంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): ప్రజాస్వామ్య తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జరుగుతున్న పోరాటానికి మద్దతివ్వాలని ప్రవాస భారతీయులకు బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే ప్రధాని మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులవల్లేనని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రమే నిధులిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అవినీతికి పాల్పడటం తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. అమెరికా పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో ఓవర్సీస్ ..మిగతా 2లో

కేంద్రం చెప్పేదొకటి.. చేసేదొకటి..

బీజేపీ బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకునేది ఎర్రజెండానే

బృందా కారత్

సెప్టెంబర్ 17 వేడుకలు కమ్యూనిస్టుల సొత్తు, హక్కు అని వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి.. చేసేది మరొ కటని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యురాలు బృందా కారత్ విమర్శించారు. పూర్తిగా అబద్ధాలు, వక్రీకర ణలు, విద్వేష ప్రసంగాలతో దేశాన్ని పాలిస్తున్నారని ధ్వజమెత్తారు. కులమతాలతో సంబంధం ..మిగతా 2లో

సమన్వయం చేసుకోండి

పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

35 వేల బూత్‌లనుంచి జన సమీకరణ!

విజయభేరి విజయవంతంపై కాంగ్రెస్ దృష్టి

డీసీసీ అధ్యక్షులతో జూమ్ ద్వారా సమావేశమైన నేతలు

నేటి నుంచి మండల స్థాయిలో సమావేశాలు

12, 13, 14 తేదీల్లో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు

2

ఢిల్లీ డిక్లరేషన్ వెనుక భారీ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

ఈనం గంభీర్, కె.నాగరాజు నాయుడుతో కూడిన దౌత్యవేత్తల బృందం 300 ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు. వివాదాస్పద ఉక్రెయిన్ అంశంపై ఇతర దేశాల్లోని తమ సహచరులతో 15 ముసాయిదాలను పంచుకున్నట్లు వివరించారు. వీరందరి కృషి వల్లే జీ20 సదస్సు తొలిరోజే నేతల మధ్య ఏకాభిప్రాయం సాధ్యమైందన్నారు. 'మొత్తం జీ20 సదస్సులో అత్యంత సంక్లిష్టమైన భాగం భౌగోళిక రాజకీయాలపై (రష్యా-ఉక్రెయిన్) ఏకాభిప్రాయం తీసుకురావడం. ఇది 200 గంటల పాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలు, 15 ముసాయిదాల వల్లే సాధ్యమైంది. నాగరాజు నాయుడు, గంభీర్ ఈ విషయంలో తనకు ఎంతో సహకరించారు అని అమితాబ్ కాంత్ చెప్పారు. జీ20 కూటమి అధ్యక్ష హోదాలో భారత్ శనివారం పెద్ద విజయాన్ని నమోదు చేసింది. పలు అంశాలపై భాగస్వామ్య దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ సంయుక్త ప్రకటనపై ఏకాభిప్రాయాన్ని సాధించగలిగింది. ఉక్రెయిన్ యుద్ధం అంశంలో తలెత్తిన పీటముడిని చాకచక్యంగా పరిష్కరించగలిగింది. సంయుక్త ప్రకటనలో సంబంధిత పేరాను సవరించడం ద్వారా అన్ని దేశాల మద్దతును గెల్చుకోగలిగింది. ఢిల్లీలో జరుగుతున్న శిఖరాగ్ర సదస్సులో.. అధ్యక్ష స్థానంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన చేశారు.

సమన్వయం చేసుకోండి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): పార్టీ అతిరథ మహారథులు హాజరు కావడంతో పాటు రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చే ఐదు గ్యారంటీ కార్డు స్కీంలను ప్రకటించే 'విజయభేరి'పై కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఈ సభను విజయవంతం చేయడం ద్వారా ఉత్సాహంగా ఎన్నికల శంఖారావాన్ని పూరించాలని భావిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనసమీకరణకు, తుక్కుగూడకు సమీపంలో ఉన్న మహబూబ్నగర్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లోని నియోజకవర్గాల ప్రజలను కూడా పెద్ద సంఖ్యలో తరలించేందుకు పార్టీ నేతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో టీపీసీసీ ముఖ్య నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్కుమార్గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 11 నుంచి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 35 వేల బూత్ల నుంచి సభకు కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చేలా చూడాలని సూచించారు. సోమవారం పార్లమెంటు పరిశీలకులు, టీపీసీసీ ఉపాధ్యక్షులతో సమీక్ష నిర్వహించాలని, ఆ తర్వాత 12, 13, 14 తేదీల్లో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించి జనసమీకరణ కసరత్తును పకడ్బందీగా పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. విజయభేరి సభ విజయవంతం చేసే కార్యక్రమాన్ని పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమన్వయం చేసుకోవాలని రేవంత్రెడ్డి సూచించారు. ఈనెల 17న సోనియాగాంధీ ఐదు గ్యారంటీ కార్డు స్కీంలను ప్రకటిస్తారని, సభ ముగిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు నియోజకవర్గాలకు వెళ్లి ఇంటింటికీ ఈ గ్యారంటీ కార్డులను అందజేయాలని కోరారు. ఈనెల 18న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటింటికీ వెళ్లి ఈ స్కీంల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు.

ప్రజాస్వామ్య తెలంగాణ కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఫ్రెండ్స్ అఫ్ బీజేపీ (ఓఎఫ్ఓబీ) ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సంజయ్ మాట్లాడారు. ప్రవాస భారతీయులు ఎన్నికల సమయంలో కచ్చితంగా కనీసం 15 రోజుల సమయమైనా వెచ్చించి దేశానికి రావాలని కోరారు. రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించడంతోపాటు పేదలకు పక్కా గృహ సదుపాయం, నిరక్షరాస్యత నిర్మూలన, ఉన్నత విద్యావ్యాప్తితోపాటు తాగు, సాగు నీటి ప్రాజెక్టులను పెద్ద ఎత్తున నిర్మించాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి అనుగుల (ఓఎఫ్ఓబీ జాతీయ పూర్వ అధ్యక్షులు), ప్రవాస భారతీయులు విలాస్ రెడ్డి, జంబుల సంతోష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తుమ్మల, వంశీ యంజాల, ప్రదీప్ రెడ్డి కట్ట పాల్గొన్నారు.

చంద్రబాబు.. జైలుకు

విజయవాడ, సెప్టెంబర్ 10 (మనం న్యూస్): స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో వచ్చిన ఆరోపణలపై రిమాండ్ విధించాలన్న సీఐడీ అభ్యర్థనపై విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పును వెలువరించింది. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల్లో ఈనెల 22 వరకు చంద్రబాబుకు రిమాండ్ విధిస్తున్నట్లు పేర్కొంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అధికారులు ఆదివారం ఉదయం 8 గంటలకు ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో సీఐడీ అధికారులు కోర్టుకు రిమాండ్ రిపోర్టును సమర్పించారు. ఆ రిపోర్ట్లో.. చంద్రబాబును సీఐడీ ఏ37గా పేర్కొన్నారు. ఈ నేరంలో ఆయనే.. ముఖ్యమైన కుట్రదారని వివరించారు. 2021 డిసెంబరు 9 కంటే ముందు ఈ నేరం జరిగిందని.. వెల్లడించారు. స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించి సీమెన్స్ ప్రాజెక్టు కోసం 6 సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలు, 36 టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థలు ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇందుకోసం.. రాష్ట్రప్రభుత్వ వాటాగా డిజైన్ టెక్ లిమిటెడ్కు రూ.371 కోట్లు విడుదల చేశారని..ఏపీ సీఐడీ అధికారులు రిమాండ్ రిపోర్ట్లో పేర్కొన్నారు. చెల్లింపులు జరిగిన మొత్తానికి వస్తు సేవలను డిజైన్ టెక్ సంస్థ అందించలేదని సీఐడి పేర్కొంది. రూ.241 కోట్లకు సంబంధించిన లావాదేవీల్లో నకిలీ బిల్లులు ఉన్నట్టు.. మహారాష్ట్రలోని జీఎస్టీ ఇంటెలిజెన్స్ గుర్తించినట్టు తెలిపింది. నకిలీ బిల్లులతో షెల్ కంపెనీల బ్యాంకు ఖాతాల నుంచి.. హవాలా ద్వారా నిధులు కాజేశారని ఆరోపించింది. అంతేకాకుండా, 2015-2019 వరకూ ముఖ్యమంత్రిగా పనిచేసిన డిజైన్ టెక్కు ప్రయోజనం కలిగించేలా వ్యవహరించారని.. సీఐడీ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఈ కేసులో తుది లబ్దిదారు.. చంద్రబాబు అని వివరించింది. గతంలో చంద్రబాబు వ్యక్తిగత సహాయకుడు పెండ్యాల శ్రీనివాస్, కిలారు రాజేష్ ద్వారా.. నిధులు స్వీకరించారని తెలిపింది. ఈ కేసులో ఏ1 సహా పలువురు నిందితులను అరెస్ట్ చేశామని సీఐడీ రిపోర్ట్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి.. చంద్రబాబు తరుపున విజయవాడ ఏసీబీ కోర్టులో సుప్రీంకోర్ట్ సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించగా.. సీఐడీ తరుపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్రెడ్డి బృందం వాదనలు వినిపించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు తర్వాత ప్రారంభమైన వాదనలు.. మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగాయి. ఆ తర్వాత ఈ కేసులో కోర్టుకు సీఐడీ సమర్పించిన రిమాండ్ రిపోర్టుపై ఇరుపక్షాలు న్యాయవాదులు సుదీర్ఘంగా తమ వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. చంద్రబాబుకు రిమాండ్ విధించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధింపు

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబుకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించిన నేపథ్యంలో.. ఏపీ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

రాజమండ్రి సెంట్రల్ జైలుకు చంద్రబాబు..!

చంద్రబాబుకు రాజమండ్రి జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఏసీబీ కోర్టు వద్ద ఐదురకాల పోలీస్ ఫోర్సులను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జైలుకు వెళ్తున్న తొలి మాజీ సీఎం చంద్రబాబే కావడం విశేషం. ర్యాలీలు, నిరసనలకు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు హెచ్చరించారు. తీర్పు తర్వాత చంద్రబాబు లాయర్లు రెండు పిటిషన్లు వేశారు. గృహ నిర్బంధానికి అనుమతి కోరుతూ ఓ పిటిషన్ వేశారు. జైలులో ప్రత్యేక సౌకర్యాలు ఉన్న గది కేటాయించాలని మరో పిటిషన్ వేశారు. అయితే చంద్రబాబు లాయర్లు చేసిన విజ్ఞప్తిని న్యాయమూర్తి తోసిపుచ్చారు. మరోవైపు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు రేపు సీఐడీ చంద్రబాబు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయనుంది. చంద్రబాబును స్కిల్ స్కాంలో మరింతగా ప్రశ్నించాలని సీఐడీ భావిస్తుంది.

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ స్కామ్లో రూ.241 కోట్లు అవినీతి జరిగిందనే అభియోగాలతో.. ఏపీ సీఐడీ పోలీసులు శనివారం ఉదయం 6 గంటలకు చంద్రబాబు నాయుడిని నంద్యాలలో అరెస్టు చేశారు. ఈ కేసులో సీఆర్పీసీ సెక్షన్ 50(1) నోటీస్ ఇచ్చిన సీఐడీ.. 1988 ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ కింద చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ-1గా చంద్రబాబు ఉండగా, ఏ-2గా అచ్చెన్నాయుడు ఉన్నారు. చంద్రబాబుపై 120(బి), 166, 167,418, 420, 465, 468, 201, 109, రీడ్విత్ 34 మరియు 37 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదైంది.

సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఆదివారం విపంచి ఆడిటోరియంలో జరిగిన టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జెడ్పి చైర్మన్ రోజాశర్మలతో కలిసి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ విలేకర్లకు బస్పాస్లు అందించారని గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లాలో 649 మందికి అక్రిడేషన్లు ఇచ్చిన ఘనత మనకే దక్కుతుందన్నారు. సిద్దిపేట ప్రెస్క్లబ్కు రూ.70 లక్షలు, దుబ్బాక, హుస్నాబాద్ ప్రెస్క్లబ్లకు రూ.20 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు మూడు మండలాలు మినహాయిస్తే అన్ని, పట్టణాలు, మండలాల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణలో 22వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. సీఎం సహాయనిధి ద్వారా స్వయంగా 220 మంది జర్నలిస్టులకు ఎల్ఓసి ద్వారా సాయం అందించడం జరిగిందన్నారు. గజ్వేల్లో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న వేణుమాధవ్ కుటుంబానికి రూ. 2 లక్షలు అందించినట్లు తెలిపారు. ప్రతి రోజు నిర్విరామంగా ఎండనక, వాననక కష్టపడుతూ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందున్నారని, ఒకరిని మించి ఒకరు పోటీ పడి వార్తలను సేకరించడంలో, సేకరించిన వార్తలను తమదైన శైలిలో ప్రచురించడంలో జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని మర్చిపోతున్నారని, జర్నలిస్టులు తమ కుటుంబాన్ని కూడా గుర్తుంచుకోవడం మర్చిపోవద్దన్నారు. ఎన్ని ఒత్తిళ్లున్నా ప్రతి రోజు ఒక గంట యోగా, నడక, ప్రాణాయామం చేయాలన్నారు. ఒకరోజు సమయం కేటాయిస్తే జిల్లాలోని జర్నలిస్టులకు 134 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయిస్తామన్నారు. సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో జర్నలిస్టులకు మంత్రి హరీష్రావు ఆధ్వర్యంలో ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగిందని, త్వరలోనే దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందిస్తామని ఎంపి కొత్త ప్రభాకర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు నగునరి శేఖర్, కార్యదర్శులు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు రంగాచారి, ప్రధాన కార్యదర్శి అజయ్కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సుభాష్, సీనియర్ జర్నలిస్టు అంజయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డిలతోపాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

భూకంపానికి 2వేల మంది బలి..

మొరాకో, సెప్టెంబర్ 10 : మొరాకోలో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 2 వేలు దాటింది. గాయపడిన వారి సంఖ్య 2వేల 59కి చేరింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉత్తర ఆఫ్రికాలోని మొరాకోలో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య 2,012కు పెరగ్గా, గాయపడిన వారి సంఖ్య 2,059కు చేరింది. శిథిలాల కింద పెద్దసంఖ్యలో ప్రజలు చిక్కుకొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రిక్టర్ స్కేల్పై 6.8 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ధాటికి.. గ్రామాలకు గ్రామాలే ధ్వంసమయ్యాయి. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించిన మకరేష్కు చుట్టు ఉన్న ప్రహరీ గోడకు తీవ్ర నష్టం వాటిల్లింది.12 వ శతాబ్దానికి చెందిన ప్రముఖ మసీదు కటూబియా సైతం దెబ్బతింది. భూకంప తీవ్రతకు రహదారులు భారీగా ధ్వంసమయ్యాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు రెస్క్యూ సిబ్బందికి ఆటంకం ఎదురవుతోంది. ఊహించని భూకంప విపత్తును ఎదుర్కొనేందుకు.. సైన్యాన్ని రంగంలోకి దించారు మొరాకో రాజు. క్షేత్రస్థాయిలో తాత్కాలిక ఆస్పత్రులను ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. ఘటనలో వేల మంది నిరాశ్రయిలయ్యారు. చాలా మంది ప్రభావిత ప్రాంతాలను విడిచి వెళుతున్నారు. మృతులకు నివాళిగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది మొరాకో ప్రభుత్వం. మొరాకోకు సాయం అందించేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. శనివారం ప్రధాని నరేంద్ర మోదీ అవసరమైన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్ కూడా మొరాకోకు సాయ పడడానికి ముందుకొచ్చింది. ఘటనపై విచారం వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్.. అవసరమైన సాయాన్ని మొరాకోకు అందిస్తామని ప్రకటించారు. మొరాకోలో ఉన్న అమెరికన్ల గురించి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

ఢిల్లీ డిక్లరేషన్ సక్సెస్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 : భారత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జీ20 శిఖరాగ్ర సమావేశాలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. సదస్సు నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలపై సభ్య దేశాలన్నీ సంతృప్తి వ్యక్తం చేశాయి. సమావేశాల చివరిరోజు జీ20 తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్కు అందించిన ప్రధాని మోదీ.. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన రోడ్మ్యాప్పై జరుగుతున్న కృషికి జీ20 సదస్సు వేదిక కావటం సంతోషంగా ఉందన్నారు. ఐరాస సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణల ఆవశ్యకతను ప్రధాని మోదీ మరోసారి జీ20 వేదిక నుంచి ప్రస్తావించారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సు అట్టహాసంగా ముగిసింది. ఈనెల 9, 10 తేదీల్లో రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్ల పరిష్కారం కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకతను సభ్యదేశాలన్నీ అంగీకరించాయి. భారత్ అధ్యక్షతన జరిగిన సమావేశాల నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలపై సభ్య దేశాలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాయి. జీ20 డిక్లరేషన్పై సభ్యదేశాల నుంచి ఏకాభిప్రాయం సాధించటం ద్వారా భారత్ అతి పెద్ద విజయాన్ని అందుకుంది. జీ20 సమావేశాల ముగింపు సందర్భంగా తదుపరి జీ20 అధ్యక్ష బాధ్యతలను ప్రధాని మోదీ బ్రెజిల్కు అప్పగించారు. ఈ మేరకు గావెల్గా పేర్కొనే చిన్న సుత్తిని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వాకు అందించారు. అనంతరం సదస్సు తీర్మానాలను ప్రధాని మోదీ ప్రకటించారు. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు సంబంధించిన రోడ్మ్యాప్పై జరుగుతున్న కృషికి జీ20 వేదిక కావటం ఎంతో సంతృప్తినిచ్చిన్నట్లు.. ముగింపు ప్రసంగంలో ప్రధాని మోదీ తెలిపారు. పలు కీలకాంశాలపై కూడా జీ20 శిఖరాగ్ర సమావేశాల్లో చర్చించినట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై ప్రగతి వేగాన్ని సమీక్షించేందుకు నవంబర్ చివరలో జీ20 వర్చువల్ భేటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

ప్రధాని నరేంద్రమోదీ.. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణల అంశాన్ని జీ20 సదస్సు వేదిక నుంచి మరోసారి లేవనెత్తారు. ఐరాసలో సభ్య దేశాల సంఖ్య పెరిగినా కూడా భద్రతా మండలిలోని శాశ్వతసభ్య దేశాల సంఖ్యలో మాత్రం మార్పు లేదన్నారు. జీ20 సదస్సులో వన్ ఫ్యూచర్ అంశంపై మాట్లాడిన ప్రధాని మోదీ.. ప్రపంచ వర్తమాన పరిస్థితులను అంతర్జాతీయ నూతన నిర్మాణం ప్రతిబింబించాలని సూచించారు. 51 సభ్య దేశాలతో ఐరాస ఏర్పాటైనప్పుడు ప్రపంచం భిన్నంగా ఉండేదని, ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 2వందలకు చేరిన విషయాన్ని ప్రస్తావించారు. ఎవరైనా సమయానికి అనుకూలంగా మారకపోతే.. వారు తమ ప్రాముఖ్యతను కోల్పోవటం సహజమని ప్రధాని మోదీ గుర్తుచేశారు.

వర్తమాన, భవిష్యత్తు ప్రపంచంపై ప్రభావం చూపే బర్నింగ్ అంశాల్లో సైబర్ సెక్యూరిటీ, క్రిప్టో కరెన్సీ ఒకటని ప్రధాని మోదీ అన్నారు. క్రిప్టో కరెన్సీ సామాజిక క్రమానికి, ద్రవ్య, ఆర్థిక స్థిరత్వానికి కొత్త అంశమని, దాన్ని నియంత్రించేందుకు ప్రపంచస్థాయి ప్రమాణాలు ఆవశ్యకతను గుర్తు చేశారు. టెర్రర్ ఫండింగ్కు సైబర్ స్పేస్ సరికొత్త వనరుగా మారిందని, దాన్నుంచి రక్షణ పొందేందుకు ప్రపంచ సహకారం, ఫ్రేమ్వర్క్ తప్పనిసరి అని గుర్తు చేశారు. ప్రతి దేశ భద్రతకు, శ్రేయస్సుకు ఇది చాలా ముఖ్యమైన అంశమని ప్రధాని మోదీ తెలిపారు.

శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతృప్తి

ఢిల్లీలో జరిగిన 18వ జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. ఉక్రెయిన్ అంశంపై భిన్న వైఖరులు కలిగి ఉన్న అమెరికా, రష్యా కూడా సదస్సు నిర్వహణ అద్భుతంగా జరిగిందని తెలిపాయి. జీ20లోని ప్రధాన భావన అయిన ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు.. ఈ భాగస్వామ్యం కట్టుబడి ఉందని బైడెన్ అన్నారు. ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన బైడెన్.. స్థిర, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, నాణ్యమైన మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, మెరుగైన భవిష్యత్తు సృష్టించే విజన్కు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.

జీ20కి అధ్యక్షత వహించిన భారత్.. ప్రపంచ ఐక్యత కోసం తనవంతు కృషి చేసిందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. ఇందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్న

> మీరందరూ అనేక అంశాలు ప్రస్తావించారు. సలహాలు ఇచ్చారు. ఇంకా చాలా ప్రతిపాదనలు పెట్టారు.సభ్యదేశాల నుంచి వచ్చిన సలహాలపై దృష్టి సారించి, వాటి ప్రగతిలో వేగం ఎలా తేవచ్చో చూడాల్సిన బాధ్యత మాపై ఉంది. నవంబర్ చివరలో జీ20 వర్చువల్ భేటీ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదిస్తున్నా. ఈ సదస్సులోని అంశాలపై సమీక్షించవచ్చు. అందులో మీరందరూ కలుస్తారని ఆశిస్తున్నా. ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు రోడ్మ్యాప్ సుఖాంతం కావాలి. ప్రపంచవ్యాప్తంగా ఆశ, శాంతి పరిఢవిల్లాలి.
>
> -నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

మేక్రాన్.. భారతదేశం తన సూత్రాలకు కట్టుబడి ఉక్రెయ్పై రష్యా దురాక్రమణ సమయంలో శాంతి సందేశాలు అందించేందుకు ప్రయత్నించిందని తెలిపారు.

అటు.. రష్యా అధ్యక్షుడు పుతిన్కు ప్రతినిధిగా వచ్చిన ఆ దేశ విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్.. భారత్ అధ్యక్షతను కొనియాడారు. చరిత్రలో తొలిసారి జీ20 దేశాలను భారత్ నేతృత్వం నిజంగా ఏకీకృతం చేసిందని ప్రశంసించారు. డిక్లరేషన్లో రష్యా-ఉక్రెయన్ పేరాగ్రాఫ్ను మిగిలిన భాగం నుంచి విడదీయలేమన్న ఆయన.. దీనికి పశ్చిమదేశాలు అంగీకరిస్తాయని ఊహించలేదన్నారు. భారత్ అధ్యక్షతన అన్ని దేశాలు సంయుక్త ప్రకటనను అంగీకరించడమనేది.. నిజంగా అర్థవంతమైన విజయమని జపాన్ ప్రధాని పుమియో కిషిదా అన్నారు.

17న జాతీయ సమైక్యతా దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. 1948 సెప్టెంబర్ 17 సువిశాల భారత్లో తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజు అని, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజు అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ వైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషి చేసిన మహోజ్వల సందర్భం అందరికీ గుర్తుంటుందని తెలిపారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబర్ 17 సందర్భాన్ని సైతం వక్రీకరించి, తమ సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే ఎత్తుగడలకు విచ్ఛిన్నకర శక్తులు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. నాటి చరిత్రతో, పరిణామాలతో సంబంధమే లేని అవకాశవాదులు, చిల్లర రాజకీయాలతో ఉజ్వలమైన తెలంగాణ చరిత్రను వక్రీకరించి మలినం చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. అత్యంత మేధో సంపత్తితో, క్రియాశీలతతో చురుకుగా స్పందించే తెలంగాణ సమాజం.. అదే చైతన్యాన్ని ప్రదర్శించి, తెలంగాణ జీవనాడిని కలుషితం చేయాలని చూస్తున్న శక్తుల కుటిలయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

కేంద్రం చెప్పేదొకటి... చేసేదొకటి...

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కూడా ముస్లింరాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం అందులో భాగమేనని వ్యాఖ్యానించారు. ఆదివారం సుందరయ్య పార్కు వద్ద సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా బృందా కారత్ మాట్లాడుతూ బ్రిటిషర్లకు సలాంకొట్టిన ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు ఇప్పుడు తెలంగాణ విమోచన దినం జరుపుతామని బయలు దేరడం సిగ్గుచేటన్నారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టులే ఆనాడు బ్రిటిషర్లు, నిజాం, దేశ్ముఖ్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం చేశారని ఆమె గుర్తు చేశారు. దాని ఫలితంగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని చెప్పారు. తెలంగాణకు ద్రోహం చేసిన వారే సెప్టెంబర్17న హైదరాబాద్కు వచ్చి వేడుకలు నిర్వహిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ పోరాటం కమ్యూనిస్టుల సొత్తు, వారి హక్కు అని స్పష్టం చేశారు. సీపీఎం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి. నర్సింహ్మారావు తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బ్రిటన్లో చైనీయుల గూఢచర్యం..!

లండన్, సెప్టెంబర్ 10 : బ్రిటన్లో కొందరు చైనీయులు నిఘా కార్యకలాపాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలు ఇటీవల వెలుగు చూశాయి. ఇద్దరు వ్యక్తులు గూఢచర్యానికి పాల్పడుతున్నట్లు బ్రిటన్ మీడియా

గౌడన్నలకు ఆర్థిక భరోసా

- ఏసి కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు, పద్మారావు

సిద్దిపేట, సెప్టెంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధి : గౌడ కులస్తులకు ఆర్థిక చేయూతనందించడం కోసం మద్యం దుకాణాలలో గౌడ కులస్తులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అనేక సదుపాయాలను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం రేణుకా ఎల్లమ్మ దేవాలయ సమీపంలో రూ.6 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ మహారేణుకా గౌడ ఏసి కన్వెన్షన్ హాల్‌ను శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో నీరాకేఫ్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గీతా కార్మిక సొసైటీలను పునరుద్ధరించి చెట్టు పన్నులు తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. సొసైటీలు ఉంటేనే గౌడ జాతి అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో సొసైటీలు పునరుద్ధరించడం జరిగిందన్నారు. సర్దార్ పాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తూ గౌడజాతి గౌరవాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. రూ. 3 కోట్లతో ట్యాంక్‌బండ్‌పై సర్దార్ పాపన్న విగ్రహాన్ని నెలకొల్పుతున్నట్లు ఆయన తెలిపారు. అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన రేణుకా ఎల్లమ్మ ఆలయ పునరుద్ధరణకు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. పద్మారావుగౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత సిద్దిపేటలోనే అన్ని రకాల అభివృద్ధి కనబడుతుందన్నారు. హరీష్‌రావు ఎమ్మెల్యేగా ఉండడం మీ అదృష్టమన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి చెట్టు పన్ను రద్దు చేయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కన్వెన్షన్ హాల్ సిద్దిపేటలో ఏర్పాటు చేసుకోవడం అది గౌడ కులస్తులకు దక్కిన గౌరవమన్నారు. గౌడ కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. సిద్దిపేటలో నూతన హైదరాబాద్ నిర్మాణమవుతుందన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో పని చేయాలి

- సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువతరం పని చేయాలని సిపియం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 10న చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సిపియం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో దొర బానిసత్వం నుండి విముక్తి కోసం నాటి రజాకార్లకు రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తిరగబడ్డ పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. ఈ పోరాటం కుల మతాలతో సంబంధం లేకుండా భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమని, ఈ పోరాటాన్ని కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం మత పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కులమత భేదాలకు అతీతంగా వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో సబ్బండ కులాలు పాల్గొన్నాయన్నారు. అదే స్ఫూర్తితో నేడు కేంద్రంలోని బీజేపి నరేంద్రమోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కుల మతాల మధ్య వైశమ్యాలు రెచ్చగుడుతూ బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడికి ప్రజలంతా చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌సాగర్ సర్పంచ్ తాడూరు రవిందర్, మండల నాయకులు పుల్లంపల్లి సాయిలు, తాడూరు మల్లేశం, మేకల కృపాకర్, ఆరుట్ల రవిందర్, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్ డంపింగ్ యార్డు, వైకుంఠధామం నిర్మాణమెన్నడు?

- ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ

తొగుట, సెప్టెంబర్ 10, మనం న్యూస్: తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో గత నెల క్రితం కూల్చివేసిన డంపు యార్డు, వైకుంఠధామాన్ని ఎప్పుడు పునర్నిర్మిస్తారని తొగుట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులు చిక్కుడు స్వామి ప్రశ్నించారు. గత నెలలో తుక్కాపూర్‌కు చెందిన డంపింగ్ యార్డు, వైకుంఠ ధామాన్ని కేఎనార్ కంపెనీ డంపింగ్ యార్డు కూల్చివేసిన స్థలాన్ని వారు ఆదివారం సందర్శించి మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే మల్లన్న సాగర్ నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో భూములు కోల్పోయామని, గ్రామంలో చెత్త వేయడానికి స్థలం లేక ఉన్న కొంత స్థలంలో డంపింగ్ యార్డు కట్టుకోవడంజరిగిందన్నారు. ఆయా కారణాలతో అకాల మరణం చెందితే మృతి చెందిన వారికి అంత్యక్రియలు చేయడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో వైకుంఠధామం నిర్మించుకుంటే వాటిని గత నెలలో గ్రామస్తులకు తెలియకుండా అకారణంగా కూల్చివేశారని, వాటిని ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు పునర్నిర్మాణం చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వెంటనే డంపింగ్‌యార్డు, వైకుంఠధామం నిర్మించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

చేర్యాల, సెప్టెంబర్ 10, మనం న్యూస్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో విసూర్ దొరలు రజాకార్ల ఆగడాలను ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ అన్నారు. ఎర్ర జెండా అండతో అనేక గడీలను గడగడలాడించి నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం కడవరకు కొట్లాడిన వీరనారి ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారంగా నిర్వహించాలని, ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, రజక సంఘం జనగామ నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ పోరండ్ల వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయిపల్లిలో శ్రావణమాస బోనాలు

కొండపాక, సెప్టెంబర్ 10, మనం న్యూస్: కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాలు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ, సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలందరికీ బిసి బంధు ఇవ్వాలి

- బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న బిఆర్ఎస్
- పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే బెదిరేది లేదు
- ఎంపికి దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలి
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 10, మనం న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న బిసిబంధు పథకం అర్హులైన బిసిలందరికీ వర్తింపజేసే వరకు బీజేపి పార్టీ పోరాటం సాగిస్తుందని, బిసిల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం రోజున దుబ్బాక మండలం హబ్సిపూర్ చౌరస్తా వద్ద మూడు గంటల పాటు సిద్దిపేట జిల్లాలోని 26 వేల మందికి బిసి బంధు అందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో బీజేపి నాయకులు, బిసి సంఘాలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి బిసిలంటే కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే కనిపిస్తున్నారని, రాష్ట్రంలో 55 శాతం పైగా ఉన్న బిసిలను ప్రభుత్వం ఓటుబ్యాంకుగా గుర్తించడం మానేసి వారందరికీ బిసిబంధు అందేలా చూడాలని హెచ్చరించారు. బిసిలకు బిసిబంధు ఇవ్వాలని కోరుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాకు మిరుదొడ్డి, భూంపల్లి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ధర్నాను విజయవంతం చేయకుండా చూడాలని కుటిల యత్నాలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ప్రజారక్షణకు కాకుండా ప్రజాస్వామ్య అణిచివేతదారులకు రక్షణగా నిలిచేలా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు బీజేపి కార్యకర్తలకు ఫోన్‌లు చేసి ధర్నాకు వెళ్తే కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని, పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా, భయభ్రాంతులకు గురి చేసినా బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి బెదిరేది లేదన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే జరిగే పరిణామాలు గత ఉప ఎన్నికల్లోనే వారికి తెలియజేయడం జరిగిందని, వారు మరో సారి అలాంటి ప్రయత్నాలకు పూనుకుంటే తిరిగి అలాంటి సమాధానమే వారు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి బీజేపి పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఏమిస్తుందని అడగడం మానేసి ముందుగా తాను ఎంపిగా ఉండి నియోజకవర్గ ప్రజలకు ఏం ఇచ్చాననేది గుర్తించాలని, ఆ విషయాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నిక బరిలోకి రావాలని, ఎంపికి దమ్ముందా అని ప్రశ్నించారు. ఇంత వరకు గొర్రెల యూనిట్ల కోసం గొల్లకుర్మలు డీడీలు కడితే నేటికీ గొర్రెల యూనిట్లు దిక్కులేవని, అంతేకాకుండా చేప పిల్లల కాంట్రాక్ట్‌ను సైతం ఆంధ్రా కాంట్రాక్టర్‌లకే అప్పజెప్తూ తెలంగాణ వాదాన్ని ఆంధ్రా కాంట్రాక్టర్ల వద్ద తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. బీజేపి ఎప్పటికీ గరీబోళ్ల పక్షానే నిలుస్తుందని, బిసిలందరికీ ప్రభుత్వం భేషరతుగా బిసిబంధు అందించే వరకు తమ ఉద్యమం ఆగదన్నారు. ఇక పోలీసులు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని, వారికి తగ్గట్టుగానే ధీటైన సమాధానం ఇస్తామన్నారు. అనంతరం సిద్దిపేట-మెదక్ రహదారిపై భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి భూంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మండల అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, నాయకులు దూలం వెంకట్ గౌడ్, మచ్చ శ్రీను, పుట్ట వంశీ, శ్రీకాంత్‌రావు, మాధవనేని భాను ప్రసాద్, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, పల్లె నిహాల్ గౌడ్, మల్లన్నగారి బిక్షపతి, రమణారెడ్డి, బీజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిసి బంధులో రాజకీయ జోక్యమా

- మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అశోక్ బాబు

తొగుట, సెప్టెంబర్ 10, మనం న్యూస్: వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే బిసి బంధు పథకం తొగుట మండలంలో రాజకీయ జోక్యంతో అధికారులు సిద్ధం చేసిన జాబితాలో ఉన్న పేర్లను తొలగించి బిఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా ఉండే వారికి బిసి బంధు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కని అశోక్ బాబు ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తొగుట మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన వీరముష్టి పురుషోత్తంకు బిసిబంధు మంజూరైనట్లు అధికారుల జాబితాలో పేరు వచ్చిందని, దానికి సంబంధించి శనివారం అధికారుల నుండి ఎంపి ప్రభాకర్ పి.ఏ. నుండి కూడా సమాచారం అందిందని, తీరా పంపిణీ సమయంలో అధికారులు సిద్ధం చేసిన జాబితాలో పురుషోత్తం పేరు తొలగించి గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి పేరును చేర్చి బిసిబంధు అందించారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా బిసి వర్గాల అభ్యున్నతికి అందిస్తున్న పథకాన్ని రాజకీయరంగు పులిమి బిఆర్ఎస్ నాయకుల అనుయాయులకు అందిస్తున్నారని, బిసిబంధుకు ఎంపికయ్యారని వారు చెప్పి పేర్లు తొలగించడం రాజకీయం కాదా అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే పురుషోత్తంకు బి సిబంధు అందించాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు అరెస్ట్‌పై భగ్గుమన్న టిడిపి నాయకులు

చేర్యాల, సెప్టెంబర్ 10, మనం న్యూస్: టిడిపి అధినేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై టిడిపి శ్రేణులు భగ్గుమన్నారు. శనివారం నంద్యాలలో కేసు వివరాలు చెప్పకుండా పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టిడిపి మండల అధ్యక్షులు కుర్రారం బాల్ నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కక్ష రాజకీయాలు చేస్తున్నారని, 40 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగన్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కర్నూలులో ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేయలేకపోయారని, కానీ మాజీ సీఎంను మాత్రం సిఐడి అధికారులు చాలా సులువుగా అరెస్ట్ చేయడం చూస్తుంటే ఇది కక్షపూరిత చర్యే అన్నారు. జగన్‌కు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు పబ్బోజు రాములుచారి, శ్రీరాముల రాజు, పాములింగం, వల్లెపు వెంకటేష్,కనకరాజు, భాస్కర్, మల్లేశంతదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాల అభివృద్ధి సంక్షేమమే నా లక్ష్యం

- విశ్వకర్మలంతా ఏకతాటిపైకి రావాలి
- తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక, సెప్టెంబర్ 10, మనం న్యూస్: సబ్బండ కులాల అభివృద్ధి సంక్షేమమే తన లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యమని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించిన వడ్రంగి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మలంతా ఏకతాటిపైకి రావాలని, అప్పుడే వారి ప్రాధాన్యత ప్రతి ఒక్కరికి తెలిసి వస్తుందన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతితోపాటు అదే రోజున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలను కాపాడుకోవడం కోసం విన్నూర్ దొర, గుండాలకు ఎదురొడ్డి తిరగబడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. నాటి పోరాట ఫలితంగానే వేలాది మంది కమ్యూనిస్టు పార్టీ సైనికులు తయారై నైజాం పటేల్ పట్వారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధురాలు ఆమె త్యాగ ఫలితంగా ఈ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమిని సైతం ప్రతి పేద కుటుంబానికి పంపిణీ చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్రంగి సంఘం అధ్యక్షులు వెంకటరాజం, సభ్యులు నరసింహ చారి, శంకర్, సుంకోజు ప్రవీణ్, గిరి, నాగభూషణం, పుల్లూరి రాజు, కర్ణాకర్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి తొగుట రవిందర్, బీజేపి నాయకులు రాజు, పల్లె నిహాల్ గౌడ్, మచ్చ శ్రీనివాస్, పుట్ట షాదుల్ స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కొండపాక, సెప్టెంబర్ 10, మనం న్యూస్: వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని కుకునూరుపల్లి, కొండపాక మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్‌లో ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. దుద్దెడలో రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి తెలంగాణ గడ్డ మీద భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటంలో పాల్గొని దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు ర్యాగల దుర్గయ్య, ఎల్లేష్, శ్రీధర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, పిఎన్ఆర్ ట్రస్టు అధినేత నరేందర్, ఎంపిటిసి బూరమైన భూములు గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు అజీమొద్దీన్, చిన్నకిష్టాపూర్ సర్పంచ్‌కనకయ్య,నాగపురిసర్పంచ్‌కర్ణాకర్‌తోపాటుపాల్గొన్నారు.

ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్

- అన్నింటా సిద్దిపేట నియోజకవర్గం ముందంజ
- మంత్రి హరీష్‌రావు

నంగునూరు, సెప్టెంబర్ 10, మనం న్యూస్: ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా నిలిచిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మండల కేంద్రమైన నంగునూరులో శనివారం రాత్రి నల్లపోచమ్మ, మాతమ్మ, మహంకాళి అమ్మ ఆలయంలో ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని బోనాల ఉత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో నిలిపి ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తలెఇపారు. గతంలో వానా కాలంలో వర్షాలు పడకుంటే గ్రామదేవతలకు బిందెలతో జలాభిషేకాలు చేసేవారని, కప్పతల్లి ఆటలు ఆడేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా కాలువల ద్వారా మన ప్రాంతానికి నీళ్లు అందాయన్నారు. సీఎం కేసీఆర్ దయ వల్ల కరువుకాటకాలు లేవని, అన్ని రకాల పంటలకు నీళ్లు అందుతున్నాయన్నారు. సిద్దిపేటలో ఐటి టవర్ ఏర్పాటు చేసుకొని సుమారు వేయి మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశం కలిపచడం జరిగిందన్నారు. నంగునూరు మండలం నర్మెటలో సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసం త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, పాలమాకుల, నంగునూరు పిఎసిఎస్ చైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, నాయకులు జైపాల్‌రెడ్డి, రాంరెడ్డి, ఆకుబత్తిని రాము తదితరులు పాల్గొన్నారు.

మొగిలిచెర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రూ 3 కోట్లతో గ్రామంలో నూతనంగా చేపట్టనున్న అభివద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మొగిలిచెర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ 3 కోట్లతో గ్రామంలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఈ ఏడాది మార్చిలో కురిసిన అకాల వర్షాలకు పోతరాజుపల్లె, మొగిలిచెర్ల గ్రామాలకు చెందిన 608 మంది రైతులకు గాను రూ 42 లక్షల 61 వేలకు పైగా విలువచేసే

చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో పంట నష్టానికి ఎకరానికి 10 వేలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ నాడైనా పల్లెల్లో పగటిపూట కరెంటు ఉండేనా..? రైతులకు నాణ్యమైన కరెంటు ఉండేనా..? ఆ నాడు నిండు అసెంబ్లీలో తెలంగాణ వాళ్లకు తెలువులు లేవు, పరిపాలించుకునే సత్తా లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అలాంటి పరిస్థితుల నుండి కొట్లాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని నేడు దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండడం మన అదష్టం అన్నారు. నేడు ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా పారదర్శక పరిపాలన కొనసాగిస్తున్న మహనీయుడు కేసీఆర్. వ్యవసాయం దండగ అని గత పాలకులు అంటే రైతులకు అండగా నిలిచి, పంట పెట్టుబడి అందించి, రైతువేదికలు నిర్మించి, నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటు అందించి, రైతు ఏ విధంగానైనా మరణిస్తే రైతు భీమాతో 5 లక్షలు రైతు కుటుంబానికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. నేడు వ్యవసాయం ఒక పండగల నిర్వహించేలా రైతులకు వెన్నంటి ఉండి అండగా నిలిచిన ఘనత కేసీఆర్ ది. ఇంతలా తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతుల బావులకాడ మీటర్లు పెట్టాలని కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలని అంటున్నారు. ప్రజలారా జాగ్రత్త. గ్రామాలలో కాంగ్రెస్, బిజెపి నాయకులు మాయమాటలతో మళ్ళీ వస్తారు. తెలంగాణకు ఎమిచేసారో చెప్పాలని నిలదీయాలని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, రైతుబందు చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : శాయంపేట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ ఆనాటి నిజాం సంస్థానంలో తెలంగాణ భాగంగా ఉండేది 1940 లలో దొరలు, దేశ్ ముఖ్‌లు, దేశ్ పాండేలు, భూస్వాములు, పెత్తందార్లు, నిజాం రాజుకు కప్పం కడుతూ గ్రామాలపై అధికారం చలాయించేవారు. ప్రజలను వివిధ రకాల పన్నుల పేరుతో పీడించడం, వెట్టి చాకిరి చేయించడం చేసేవారు అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిన్న వీర వనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి ఆర్డీవో రమేష్ వెనుకబడిన తరగతుల అధికారి రామ్ రెడ్డి కార్పొరేటర్ చీకటి శారదా ఆనంద్ రాజు తెలంగాణ రజక హక్కుల సాధన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి రమేష్ మధు చందర్ అంకయ్య బిక్షపతి లక్ష్మీనారాయణ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ టైల్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

హసన్‌పర్తి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట సెంటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ టైల్స్ షాపును ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శ్రీరామ టైల్స్ షాప్ యజమానులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టైల్స్ షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మిరియాల రాజ్ కుమార్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, దర్గా పిఎసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, మాజీ కార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్, ఒకటవ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, 66 వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

నల్లబెల్లి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: నల్లబెల్లి మండల కేంద్రంలోని రామాలయం గుడి దగ్గర చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లబెల్లి గ్రామ సర్పంచ్, రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పనిచేసి నేటి తరానికి భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తిదాయకంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వీరయ్య పల్లి సర్పంచి మహేందర్, దళిత సంఘం నాయకులు పరికి కొర్నెల్, రజక సంఘం గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పున్నం రాజు, కొత్త గట్టు ప్రభాకర్, మామిడివేణు, పొడెటిసాగర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘన్పూర్‌లో ఘనంగా ఐలమ్మ వర్ధంతి సభ

- ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి ఉద్యమాలకు ఊపిరి పోయాలి
- ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు నా వంతు సహకారం ఉంటుంది
- ఎంపీటీసీ గన్ను నరసింహులు

స్టేషన్గన్పూర్, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : చిట్యాల ఐలమ్మ చేసిన ఉద్యమాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఊపిరి పోయాలని స్టేషన్ ఘన్పూర్ ఎంపీటీసీ గన్ను నర్సింలు అన్నారు స్టేషన్గన్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు తెలంగాణ రజక వత్తిదారుల సంఘం మండల కన్వీనర్ అక్కిన పల్లి అంజయ్య అధ్యక్షతన వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉన్నయని నేటి ప్రభుత్వాలు ఆమె వర్ధంతి జయంతి సభలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు కానీ గ్రామాలలో ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చేసిన పోరాటాలను మదిలో నిలుచుకొని కొనసాగాంచిన అవసరం ఎంతైనా ఉందంటూ ఆయన అన్నారు పాలకుర్తిలో ఆమె చేసిన పోరాటాలకు విష్ణురూ రామచంద్రారెడ్డి కూడా గజగజలాడాడని పంటను పోసుకొని వెళుతున్న ఆయనను నడుము బిగించి ఒరేయ్ దొర అంటూ ఆమె చేసిన ధైర్య సాహసాలకు మహిళ లోకం కూడా ఉండాలని ఆయన అన్నారు స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆమె పెట్టే విగ్రహానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కోఆప్షన్ నెంబరు పొన్న బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు పొన్న శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్అజయ్ కుమార్ డాక్టర్ రాజేశ్వర్.కొలిపాక రవి అక్కనపల్లి వెంకన్న, అక్కెనపల్లి సత్తయ్య కేశరాజు రాజు, బోసు ఐలయ్య, పొదల రవి ప్రసాద్, బూశెట్టి సురేష్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎదునూరి రమేష్, కార్యదర్శి గోపగోని వెంకటేష్, మోడల్ కాలనీ రాజయ్య లక్ష్మణ్ కుమార్, కుంభం కుమారస్వామి లతోపాటు తాటికొండ. మీదికొండ శివునిపెల్లి, ఘనపూర్ గ్రామాలతో పాటు వివిధ సంఘాల బాధ్యులు వర్తక వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

బిజెపి పరకాల ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసుకున్న మున్సిపల్ బిజెపి కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి

పరకాల, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త, హనుమకొండ జిల్లా ఓబిసి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి పూర్ణాచారి ఆదివారం పరకాల పట్టణం లోని అమరదామంలో అమరవీరులకు నివాళులర్పించి బిజెపి పరకాల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తన చిన్ననాటి నుండి పలు సేవా కార్యక్రమంలో పాల్గొంటూ చాలా సేవా కార్యక్రమాలు చేశారు. పరకాల పట్టణంలో టిఆర్ఎస్ కౌన్సిలర్ పై పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే ముందుండి సేవ చేస్తూ పరకాల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి పరకాల నియోజకవర్గ బిజెపి కార్యక్రమాలకు ముందుండి తన వంతుగా కార్యకర్తలకు అండుగా ఉంటుననని అన్నారు. యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న యువ నాయకుడిగా ఉండి రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి ఆశీస్సులతో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలలో పరకాలలో బిజెపి ఎగర వేస్తానని అన్నారు.

హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి దరఖాస్తు చేసిన డాక్టర్ బండి శ్రీనివాస్

కేయూ, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ నుండి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ బండి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా పోటీ చేయుటకై తన యొక్క బయోడేటా అప్లికేషన్ ఫారం ను హైదరాబాద్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ పెద్దలకు ఇవ్వడం జరిగింది. తను విద్యార్థి నాయకునిగా, జేఏసి లీడర్ గా పనిచేస్తానని తనకు టికెట్ కేటాయిస్తే తప్పకుండా హుజరాబాద్ నియోజకవర్గం నుండి గెలిచి తీరుతానని బండి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.

బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 66 వ డివిజన్ హసన్‌పర్తిలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు, 56 వ డివిజన్ జవహర్ కాలనీలో నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

గీసుగొండ, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : గీసుగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, 6 వ వార్డ్ మెంబర్ కందికొండ మొగిలి ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సాదరం గా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఆయా పార్టీల విదివిధానాలు నచ్చకనే బిఆర్ ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ దొడు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఇంచార్జిగా మురళి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జిగా చెన్నారావుపేట గ్రామ చెందిన ఎడ్ల మురళి ఆదివారం ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డివి నరేందర్ రావు నియామక పత్రాలు జారీ చేశారు. కాగా మురళి గతంలో మండల నియోజకవర్గ జిల్లాస్థాయి నాయి బ్రాహ్మణ సంఘాల్లో పలు కీలక పదవులు నిర్వహించారు నాయి బ్రాహ్మణులను ఏకం చేసి సంఘం అభివద్ధికి తన వంతు కషి చేస్తున్నారు ఈయన యొక్క సేవలను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించుటకు సహకరించిన రాష్ట్ర బాధ్యులకు నరేందర్ రావునాయికి కతజ్ఞతలు తెలిపారు అందరి సహకారంతో సంఘ అభివద్ధికి పాటుపడతానని నాయి బ్రాహ్మల్ల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు కాగా ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా మురళి నియామకం పట్ల మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సమ్మెట బిక్షపతి ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ ఎడ్ల మల్లయ్య జంపాల శ్రీనివాస్, సూత్రపు సుధాకర్, ఎడ్ల కుమార్అభినందించారు

ఐలమ్మకు ఘన నివాళి

నర్మె, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఐలమ్మ 38 వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రజక సంఘ భవనంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య, చంద్రయ్య, శ్రీధర్, యాదగిరి, మల్లయ్య, నరసింహులు, శ్రీనివాసు, సత్యనారాయణ, సంపత్, రాజేష్, కరుణాకర్, మల్లేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

లింగాల గణపురం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని విగ్రహానికి పుష్పాల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వీరానారి ఐలమ్మ ఆశయా సాధనకోసం కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ మనోహర్, రజక సంఘం మండల అధ్యక్షులు దీకొండ రాజు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదునూరి వీరన్న, మండల రజక మహిళా అధ్యక్షురాలు ఏదునూరి పద్మ, నాయకులు ఉప్పల మధు, వీరస్వామి, ఎడ్ల రాజు, కారంపూడి చంద్రయ్య, బెజ్జం చంద్రయ్య, గట్టగల నాగరాజు, బోయిని జంపయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి

నర్సంపేట, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : విప్లవ పోరులో వీరనారి ''చాకలి ఐలమ్మ'' వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ సమాజానికి వారు అందించిన సామాజిక ఉద్యమ స్ఫూర్తిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పని చేసి నేటి తరానికి, భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తి దాయకంగా నిలిచిన విప్లవ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు రజక సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల ఇండ్ల తనిఖీలు

వరంగల్, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ముందుస్తుగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్ల ఇండ్లను స్థానిక పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు రౌడీ షీటర్ల స్థితి గతుల పై ఆరా తీయడంతో పాటు వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యకలాపాలను పోలీసులు రౌడీ షీటర్లు, వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు రౌడీ షీటర్లను హెచ్చరించారు.

తాండూరులో నూతన కార్యాలయాల ప్రారంభం

తాండూరు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు డివిజన్ పరిధిలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ నూతన కా ర్యాలయాలను ఏర్పాటు చేశారు. వీటిని మంత్రి స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతోనే ప్రభు త్వం నూతన జిల్లాలు, మండలాలు, పంచాయతీలు, డివిజన్లను ఏర్పా టు చేయడం జరిగిందని, వాటికి అనుగుణంగానే దశల వారీగా అభివృ ద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు నిరంతరం అధికారులు అందుబాటులో ఉండే విధంగా కార్యాల యాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇక నుండి వికారాబాద్ వరకు వెళ్లే పని లేకుండా తాండూరు సబ్ డివిజన్‌కు సంబంధించిన పనులన్నీ తాండూరులోనే జరుగుతాయని, కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందికి గురు కాకుండా ఎప్పటికప్పుడు పనులన్నీ సజావుగా సాగుతాయని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకా లతో పాటు అభివృద్ధి పైన కూడా దృష్టి సారించి చిన్న చిన్న తండాలు 500 జనాభా ఉన్న గ్రామాలన్నింటినీ పంచాయతీలు చేసి దానికి అనుగు ణంగా సేవలం దించాలనే ముఖ్య ఉద్దేశంతోనే నేడు కార్యకలాపాలు కొన సాగుతు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ తారా సింగ్, జడ్పిటిసి మంజు ల వెంకటేశం, ఎంపీపీ అనిత రవీందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ తాటి కొండ స్వప్న పరిమల్, మండల పంచాయతీ అధికారి రతన్ సింగ్, పం చాయతీ రాజ్ ఏఈలు నందిని, సంతోష్, రైతుబంధు మండల కో-ఆరి డినేటర్ రామలింగారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కోటిపల్లి, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో భా రీ చేరికలు కొనసాగుతున్నాయని మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ కొండ బాలకృష్ణారెడ్డి గా ర్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కోటపల్లి మండలం జిన్నారం కొ త్తపల్లి తదితర గ్రామాల నుంచి భారీగా టిఆర్ఎస్ పార్టీ నుంచి కాం గ్రెస్లో చేరారు. వీరికి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కండువా లు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండ ల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ. టిఆర్ఎస్ పార్టీ లో దొరల పాలన కొనసాగుతుందని సామాన్యుడికి అన్యాయం జరు గుతుందని నేడు పథకాలన్నీ టిఆర్ఎస్ పార్టీ నాయకులకే ఇస్తూ ఇత ర పార్టీ నాయకులు అంటూ సామాన్య జనాలపై ముద్ర వేసి పథకా లు ఇవ్వలేక అన్యాయం చేస్తున్నారని సూచించారు. ప్రజల నుంచి వె ళ్ళిన టాక్సీ డబ్బులే ప్రభుత్వం ఖర్చు పెట్టే విధానం ఉన్న కేవలం టిఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం వంటిదని పార్టీని అందులో సామాన్యులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తూ నేడు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అందుకే ఆయా గ్రామాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరినారని వీరందరికీ ఘనం గా స్వాగతించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం గ్రామాని కి చెందిన మాజీ సర్పంచ్ మల్లేశంతోపాటు 60 మంది చేరగా కొత్తప ల్లి గ్రామం నుంచి లింగయ్యతో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలు ఆర్కే పురం డివిజన్ నాయకులు ఎల్లయ్య, కం చర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు మహేశ్వ రం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ ప్రెసిడెంట్ పెండ్యాల నగేష్‌లు ముఖ్యఅతిథిగా హాజరై ఐల మ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ మహిళా తెగువను ప్రపంచానికి చా టి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె యొ క్క పోరాట పటిమను మహిళలందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కొండ్ర శ్రీనివాస్, అల్లావుద్దీన్ పటేల్, ఎస్కే మహమ్మద్, సోమేశ్వర రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, ముచ్చింతల జగ న్, వేణు, మహమ్మద్, జాహిద్, శ్రీరాములు, ఎంకే మహేష్ నవీన్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, అనురాధ శర్మ తది తరులు పాల్గొన్నారు.

ఎస్సై జాబ్ సాధించాలంటే చదువుతోపాటు గ్రౌండ్ వర్కౌట్ ఎంతో ముఖ్యం

- ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్): ఎస్సై జాబ్ సాధిం చాలంటే నిరంతరం చదువుతోపాటు గ్రౌండ్ వర్కౌట్ కూడా ఎంతో ముఖ్యమని ఫిజికల్ డైరెక్టర్ నందు నాయక్ అన్నారు. నందు ఆర్మీ అకాడమీలో శిక్షణ తీసుకున్న మానిక నిరంతరం కష్టపడుతూ 2018 లో జాబ్ మిస్సయిన ఎక్కడ అధైర్య పడకుండా నిర్లక్ష్యం చేయకుండా ప్రయత్నం చేయడంతో 2023లో ఎస్సైగా సెలెక్ట్ అవడం ఎంతో ఆ నందాన్ని ఇచ్చింది అన్నారు .నందు ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో ఆం ధ్రప్రదేశ్ విద్యార్థుల శిక్షణ తీసుకుంటున్నారు వాళ్లకి ఒక ఆదర్శంగా ఉంటుందని వాళ్ల సమక్షంలో ఎస్సైగా సెలెక్ట్ అయిన మానికను నం దు ఆర్మీ అకాడమీ డైరెక్టర్ నందులాల్ సన్మానం చేయడం జరిగింది. నందు ఆర్మీ అకాడమీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాకుండా కేం ద్రంలో కూడా సత్తా చాటుతున్నారు.నందు ఆర్మీ అకాడమీ ఒక్కటే ల క్ష్యం విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉంటుంది ఇంకా ఇక్కడితో ఆగిపోకుండా ఇక మంచి స్థాయిలో వెళ్లాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను శిక్షణ తీసుకున్న విద్యార్థులు నిజాయితీ గా కష్టపడితే జాబ్ ఏమి కష్టం కాదనివాళ్లకు సూచనలు ఇవ్వడం జరిగింది.

కారు నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

దౌల్తాబాద్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎ రే వంత్ రెడ్డి సమక్షంలో దౌల్తాబాద్ మండల్ గోకఫసల్వాడ్ గ్రామానికి చెందిన అ సుదర్శన్ రెడ్డి, వారితో పాటు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖా యం. నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచెయ్యాలని పిలుపు ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ రూపురేఖలు మార్చిన రోహిత్ రెడ్డికి జై..!

- చెంగోల్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు భారీగా చేరికలు
- ఆహ్వానించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో చేరిక

తాండూరు, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన పైలెట్ రోహిత్ రెడ్డికే గ్రామ రూపురేఖలు మార్చిన జై కొడతామని తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెం దిన మహిళలు, యువకులు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ మండల ప్ర ధాన కార్యదర్శి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన దాదాపు 250 మంది మహిళలు, యువకులు, ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. తాండూరు పట్టణంలోని ఎమ్మె ల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీ ఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా అందరు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. అనంతరం రాకేష్ గౌడ్ తోపాటు కార్యకర్తలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవడ డంతో పాటు భారీ మెజార్టీ అందించేలా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రాంలింగారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పటేల్ ఉమాశంకర్, అంతారం సర్పంచ్ రాములు, చెంగోల్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

తాండూరు, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : తెలంగాణ సాయుధ పో రాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స మావేశ మందిరంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఐలమ్మ చిత్రపటానికి బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, అదన పు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించా రు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ,పెత్తందారి వ్య వస్థకు, దొరల పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. మహిళ అయి ఉండి కూడా తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటారని కొనియాడారు. దొరల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ధీరవనిత ఐలమ్మ అని కొని యాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధ నకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడి న తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, ఎంపీడీవో సత్తయ్య, చాకలి సంఘం అధ్యక్షులు మారుతి, దత్తు, చిట్టంపల్లి రాములు, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు కిష్టయ్య, రాష్ట్ర ఉత్సవాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ సం గీతం రాజలింగం, జిల్లా ఎస్సీ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు జగదీష్, వి విధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అనంత సాహిత్య సాంస్కృతిక ఆధ్వర్యంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

పరిగి, సెప్టెంబర్ 10. మనం న్యూస్ ; అనంత సాహిత్య సాంస్కృ తిక వేదిక పరిగి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజు పట్టణంలోని పుట్టప ర్తిసాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క వులు ఆకుల మల్లికార్జున్ రచించిన వీరతిలకం,పాలేపల్లి పుష్ప వెంకట య్య రచించిన శ్రీ వేంకటేశ శతకం, బండిమల్లికార్జున్ రచించిన బండివా రి మణిపూసలు శతకా లను ప్రముఖ కవి కాళోజీ తొలి పురస్కార గ్రహీత డా. అమ్మంగి వేణు గోపాల్ గారి చేతుల మీద ఆవిష్కరించారు. అనంత రం ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వక్తలు శ్రీ అమ్మంగి వేణుగో పాల్ మరియు భాస్కరయోగి లు మాట్లాడుతూ, కాళోజీ నారాయణ రా వు జీవిత విశేషాలను కొనియాడారు. కాళోజీ నారాయణ రావు తన కవిత్వంలో ప్రధానంగా తెలంగాణ పదజాలం, యాస, భాష పలుకుబడి నుడికారాలను ఉపయోగించారని గుర్తుచేశారు. నిజాం నిరంకుశ పాల నపై, పారాయి పాలనలో తెలంగాణ అణచివేత పై తన కలాన్ని కది లించి,గ్రామీణ ప్రాంతాల ప్రజలు మాట్లాడే మాటల్లో కవిత్వాన్ని లిఖించి, యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పరిచిన దార్శనికుడని కొనియాడా రు. తను మాట్లాడినా, కవిత్వం రాసినా ఎవరికీ భయపడేవాడుకాదనీ, నేటి సమాజంలో కవులు అమ్మడు పోని కవితలు రాయాలని అన్నారు. కవుల కలాలు కదలనిదే ప్రజాచైతన్యం జరగదన్నారు.అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో కవుల కవితాపఠనం శ్రోతలను ఆకట్టుకుంది.ప్రముఖ అ ష్టావధాని డా'మలుగ అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన అష్టావధానం కా ర్యక్రమంలో పృచ్ఛకులు ప్రశ్నలు సంధిస్తుండగా,అంజయ్య అవధానం వీ నుల విందుగా జరిగింది. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత, అ నంత సాహిత్య సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు, బహుముఖ ప్రజ్ఞా శాలి దోరవేటి చెన్నయ్య, అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక గౌరవ అధ్యక్షుడు బిపి నర్సిములు గుప్త,జిల్లా అధ్యక్షుడు బొబ్లోద్ రాఘవేంద్రా చార్య, ప్రధాన కార్యదర్శి టి.ఆశీర్వాదం, మణిపూసలు సృష్టికర్త వడిచర్ల సత్యం, గంటామనోహర్ రెడ్డి,పరిగి శాఖ నిర్వాహకులు నర్సయ్య, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక పరిగి శా ఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులతో అ నంత కోశాధికారి డా. యం. రాజు ప్రమాణస్వీకారం చేయించారు.

అన్ని పార్టీలు బీసీలకు 60 అసెంబ్లీ సీట్లు ఇవ్వాల్సిందే

- బీసీ అభ్యర్థిని సీఎం గా ప్రకటించాలి: జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

ఎల్బీనగర్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్): అన్ని పార్టీలు బీసీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాల్సిందని లేకుంటే ఆ పార్టీలకు రాజకీయ స మావేశం తప్పదని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం సరూర్నగర్ స్టేడియంలో బీసీ సింహ గ ర్జన సభను శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ము ఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయా దవ్, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీలు వి హనుమంతరావు, మధు యాష్కి గౌడ్, సిపిఐ పార్టీ నాయకులు ప్రభాకర్, డిఎస్పీ అధ్యక్షుడు డాక్ట ర్ విశారదన్ మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజులా శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేస్ పార్టీలకు రాజకీయ స మాధి తప్పదు అని అన్నారు.సామాజిక న్యాయం, సబ్బండ కులాలకు రా జకీయ అధికారం, కులానికో సీటు బీసీలకే ఓటు.. అనే ఎజెండాతో, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 60 అసెంబ్లీ స్థా నాలు, బీసీలకే సీఎం పీఠం దక్కాలనే డిమాండ్ తో ఈ సభను నిర్వహిం చినట్లు తెలిపారు.బీసీలు రాయితీలకు, సంక్షేమ పథకాలకు రాజీ పడకుం డా రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా రాజకీయ పోరాటం నిర్వహించడా ఠినికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సీఎం కేసీఆర్ బిఆరెస్ పార్టీ నుండి ఒక్క సీటు కూడా బిసి మహిళకు కేటాయించక పోవడం అన్యాయమన్నా రు. బిఆరెస్ జాబితా మాత్రమే ప్రకటించారు.బీ ఫామ్ ఇవ్వలేదు. ఇకనై నా సీఎం పునరాలోచించి బీసీలకు 60 సీట్లు ఇవ్వకుంటే తమ సత్తా చూ పిస్తామని జాజుల హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కూడా సగం స్థానాలు బీ సీలకు ఇవ్వాలని. సీఎం బిసి అభ్యర్థిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సింహ గర్జన సభలో పలు తీర్మానాలను ప్రకటించారు.

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : తెలంగాణ రైతాంగ పో రాట యోధు రాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగుడాల ఏల్లయ్య, పగడాల శ్రీశైలం, పగిళ్ళ అంజి, నగేష్, శ్రీను (డాలీ), నగేష్, వెలిజాల శివ, విప్లవ్, కానుగుల సాయి కుమార్, ర వి, ప్రసాద్, పగిళ్ళ గణేష్, రాజు, రేవల్లి సాయి, కిట్టు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 10. మనం న్యూస్: పరిగి మాజీ ఎమ్మె ల్యే రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పా ర్టీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు సందర్భంగా వారు మా ట్లాడుతూ క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విభేదాలు లేకుండా పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమం లో వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయుడు అబ్దుల్లా సలాంకు ఘన సన్మానం

కోడంగల్, సెప్టెంబర్ 10. మనం న్యూస్; కోడంగల్ పట్ట ణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అబ్దుల్ స లాం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందారు. ఈ సందర్భంగా కోడంగల్‌లోని మక్కామసీద్ లో ఆదివారం రోజు మస్లీంసోదరులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కోడంగల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ అబ్దుల్ సలాంకు శాలువా కప్పి పూలదండతో సన్మానించారు. ఈకా ర్యక్రమంలో అబ్దుల్ కరీం,అశ్రఫీ, షేక్ ఆదిల్, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ జబ్బార్, సయ్యద్ ఇసాక్ పాషా, సయ్యద్ మహమ్మద్, సయ్యద్ అమీర్ అలీ, బాబటైలర్, అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాలలో ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు

కోడంగల్, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : కోడంగల్ ని యోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల కేంద్రంలో గత మూ డురోజులుగా నవగ్రహ, పోచమ్మ తల్లి మరియు నాభిశి ల(బొడ్రాయి)ల ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం లో మూడవరోజైన ఆదివారం రోజు బొడ్రాయి మరియు పోచ మ్మ తల్లి విగ్రహాలు ప్రతిష్టించారు.అనంతరం గ్రామంలోని మ హిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లి కి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం, ప్రసాదం అందించా రు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డుమెంబర్‌లు, గ్రా మ పెద్దలు,యువతీ యువకులు బంధు-మిత్రులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం కల్పించండి

- తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత

తాండూర్ టౌన్, సెప్టెంబర్ 10. (మనం న్యూస్) : రాను న్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని తాండూర్ బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొ న్నారు. ఆదివారం రోజున హైదరాబాద్ లోని బిజెపి పార్టీ కా ర్యాలయంలో బిజెపి మహిళా మోర్చా నాయకులతో కలిసి దర ఖాస్తును సమర్పించారు. తాండూర్ పట్టణంలోని నాయకులం దరూ దాదాపుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తులు సమర్పించా రు. బిజెపి అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపిస్తారో వేచి చూ డాల్సిందే అంటున్నా తాండూర్ నియోజకవర్గ ప్రజానీకం.

సబ్బండ జాతుల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

సూర్యాపేట, సెప్టెంబర్ 10, మనం ప్రతినిధి: సబ్బండ జాతుల ఆత్మగౌరవ బావుటా ఎగరేసిన వీరనారీ చాకలి ఐలమ్మ అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వెట్టి చాకిరి వ్యతిరేకంగా, బానిస సంకెళ్ల విమూక్తికోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. సమైఖ్య రాష్ట్రంలో విస్మరణకు గురైన ఐలమ్మను స్వరాష్ట్రం సాధించుకున్నాక సిఎంకేసిఆర్ అధికారికంగా జయంతి, వర్ధంతిని నిర్వహిస్తు ఐలమ్మకు గౌరవం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతో అంతట మోడరన్ దోబి ఘాట్లను రజకుల సౌకర్యార్థం నిర్మించామని అన్నారు. అలాగే ఎంబిసి కార్పోరేషన్ ద్వారా రజకులకు పెద్ద ఎత్తున రుణాలు స్వయం ఉపాధి యూనిట్లను మంజురు చేశామని గుర్తు చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంజీవనాయక్, పుట్టకిషోర్, జహీర్, వైవి తదితరులు పాల్గొన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద వీ రనారీ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు రమేష్‌గౌడ్, గుండాగాని రాములు, సంతోష్, జలేందర్, నారాయణ, వెంకనారాయణ, భాస్కర్ రవికూమార్, పరమేష్, వెంకటేశ్, రాములు, నరేష్, అంజయ్య, సాయికిరణ్, నర్సయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

ఈ నెల 18 నుండి నిర్వహించబోయే వినాయక చవితి వేడుకలలో భాగంగా మట్టి విగ్రహాలనే పూజిద్దామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లుపై ఆదివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీసులు, భానుపూరి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పర్యావరణ హిత గణేష్ విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మండపాల్లో, ఇండ్లలోనూ పర్యావరణహిత వినాయక ప్రతిమలను ప్రతిష్టించి, పూజించాలని కోరారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడటంతోపాటు మట్టి గణపతులను నిమజ్జనం చేయడం ద్వారా కలుషితమయ్యే నీటిని నివారించవచ్చని అన్నారు. పిఓపి విగ్రహాలలో వాడే రసాయనాల ద్వారా నీరు కలుషితమవుతుందని, దీనివల్ల అనేక వ్యాధులు వ్యాపించడంతోపాటు నీటిలో జీవించే జల రాశులకు ప్రాణాహాని కలుగుతుందని అన్నారు. అదే విధంగా ఈ నెల 18 నుండి 27 వరకు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, జిల్లాగ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్డీఓ బ్రహ్మచారి, డీఎస్పీ నాగభూషణం,భానుపూరి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న ఎస్ఎం.రఫీ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10, మనం న్యూస్: హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎస్ఎం. రఫీ కోదాడ కేఆర్ఆర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తూ ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటి హైదారాబాద్ వారు ప్రతిసంవత్సరం ఉత్తమ అధ్యాపకులకు ఇచ్చే అవార్డుల కార్యక్రమంలో భాగంగా ఎస్ఎం. రఫీని ఎంపిక చేశారు. శనివారం రాత్రి హైదారాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రాండ్ సరోజినినాయుడు వనిత విద్యాలయం అడిటోరియంలో రెడ్‌క్రాస్ సొసైటి అధ్యక్షులు మామిడి భీంరెడ్డి, మాజీ హైకోర్టు న్యాయమూర్తి నేరెళ్ళ మాల్యాద్రి వనతి మహ విద్యాలయ ప్రిన్సిపల్ డా.శోభరాణిల చేతుల మీదుగా ఎస్ఎం. రఫీకి షీల్డ్ అందజేసి గజమాల, శాలువతో సత్కరించారు. ఎస్ఎం. రఫీకి ఉత్తమ అద్యాపక అవార్డు రావడం పట్ల కేఆర్ఆర్ కళాశాల అధ్యాపక బృంధం, హుజూర్ నగర్ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంసీ బోర్డు మెంబర్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ విజయ్‌భాస్కర్, జగన్, రెడ్‌క్రాస్ సొసైటి సభ్యులు చీకూరి లీలావతి, కల్పనదత్తా, సుప్రజాలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 10, మనం న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ భూమి భుక్తి విముక్తి కోసం పెత్తందారీ వ్యవస్త అధిపత్యం పై పోరాటం చేసిన గొప్ప మహిళ అని ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికినీ చిరస్మరణీయమని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హజరై ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రజకులకు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని, సూర్యపేట జిల్లా కలెక్టరేట్‌కు ఐలమ్మ పేరు పెట్టాలన్నారు. ఐలమ్మ చరిత్రను, పోరాట స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో గూడెపు వినోద్, పిచ్చయ్య, వెంకటనారాయణ, వార్డు మెంబర్ అలీ, బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ సాంభశివ, వీరస్వామి, గుర్వయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

వీరవనిత చాకలి ఐలమ్మ

ఇల్లందకుంట, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలిఐలమ్మ) 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఆమె కనబర్చిన ధైర్యసహాసాలను ఆయన కొనియాడారు. కులవివక్షను ఎదురిస్తూ సాగిన ఆమె పోరాట స్ఫూర్తి ప్రజలకు ఆదర్శమని, తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరు చేసిన వీరవనితను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్య క్రమాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధ్వంసాని కుమార్, కందాల కొంరెల్లి, రావుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

- తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్

ముత్తారం,సెప్టెంబర్ 10 మనం న్యూస్ : తెలంగాణ వీర వణిత చాకలి ఐలమ్మ ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ముత్తారం మండలంలోని మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్ పేర్కొన్నారు. ఆదివారం మచ్చుపేటలో ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సాయుధ తెలంగాణ పోరాట కాలంలో వారు కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. వివక్షను ఎదురిస్తూ సాగిన నాటి వారి పోరాట స్ఫూర్తి,తెలంగాణ సాధన ఉద్యమంలో ఇమిడి ఉన్నదని అన్నారు. చాకలి ఐలమ్మ దున్నేవాడిదే భూమి పంట పండించే వాడిదే అనే నివాదంతో పట్వారి శేషగిరిరావు ఇంటిని కూల్చివేసి పంటను పేద ప్రజలను పంచి నటువంటి దీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఐలమ్మ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ,తెలంగాణ పోరాట యోధులను ప్రభుత్వం జయంతి,వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ,తెలంగాణ పోరాట యోధులను ప్రభుత్వం సమున్నత రీతిలో స్మరించుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మాదాసి చిన్నయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

పార్టీకి దరఖాస్తు చేసుకున్న కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి, సెప్టెంబర్ 10, మనం న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గానికి బాజాపా తరపున ఆ పార్టీ నాయకులు కడియం రామచంద్రయ్య ఆదివారం బిజేపి కార్యాలయంలో ధరఖాస్తును సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వేల్పుల బంగారు స్వామి, హనుమంతు, వెంకన్న, సోమన్న, రాజు, రాము యాదవ్, నర్సింగ్, మహేష్, శేఖర్, రమేష్, వెంకన్న, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసుదన్, మల్లేష్, యాదగిరి, ఎల్లయ్య, వీరేష్, సోమయ్య, మల్లయ్య, సుభాష్‌రెడ్డి, సోమిరెడ్డి, జాన్సీరాణి, ఇంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డి, దీన్‌దయాళ్, కళ్యాణ్, చందర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్‌పిఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు

ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 10, మనం న్యూస్: పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్ట భద్రత కల్పించాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నెల 22 వరకు రిలే నిరహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పో కార్యాలయం ముందు నిర్వహించిన నిరహార దీక్షలోపాల్గొని మాట్లాడుతూ..... 18 నుండి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో ఏలాగైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు తెవాలని దీనికి ప్రతిక్షాలు కూడా ఒత్తిడితేవాలని కోరారు. సామాజిక న్యాయమని చెప్పి అనేక మార్లు మాట్లాడిన ప్రతిపక్షాలు మౌనం వహించడం మాదిగ కులాలకుద్రోహం చేసినట్లేనని, ఇప్పటికైన పార్లమెంట్‌లో బిల్లు పెట్టి మద్దతు పలకాలని పేర్కొన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకేప్పుడని కేంద్రప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ దీక్షలో ఆ సంఘం నాయకులు గంగరాజు, చిన్ని, పవన్, నవిన్, రవీంద్ర, నాగార్జున లింగయ్య, నరేష్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతలకు అందుబాటులో ఉండాలి

సూర్యాపేట సెప్టెంబర్ 10, మనం ప్రతినిధి: వారం రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు ఉదయం 08: 30 నుండి సాయం త్రం 07:30 గం. ల వరకు రైతులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో వ్యవసాయ అధికారులతో యూరియా, ఎరువుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు ఆధైర్యపడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఏఈఓ లు, ఏఓలు రైతులకు అందుబాటు లో ఉండి, ఎరువులు, యూరియా సర ఫరా సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీ ష్‌రెడ్డి చోరువతో జిల్లాకు 1000 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నాయని, అధనంగా మరోక వెయ్యి మెట్రిక్ టన్నుల యూరి యా కూడా జిలాకు వస్తున్నట్లు తెలిపారు. మొత్తం 2వేల మెట్రిక్ ట న్నుల యూరియా వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాల సీ ప్రకా రం యూరియా బఫర్ స్టాక్ మర్కెట్ వద్ద 2800 మెట్రిక్ ట న్నుల నిల్వలు ఉన్నాయన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన తా ళ్ల చె రువు, ఊరుగడ్డ, నెమ్మికల్, వర్ధమానుకోట, నడిగుడెం, హుజుర్‌నగర్ ఏఓ, ఏఈఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయవల్సిందిగా డీఎఓ రామారావు నాయక్‌కు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అవసరమేరకు మాత్రమే యూరియా, ఎరువులు వాడాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎం మార్కెట్ జ్యోతి, ఏడీఏలు జగ్గ నాయ క్, వాసు, స్వర్ణ, సునీత, అధికారులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మా... చల్లంగా చూడు తల్లి

- హుజూర్‌నగర్‌లో వైభవంగా ముత్యాలమ్మ జాతర
- అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఉత్తమ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్,సెప్టెంబర్ 10, మనం ప్రతినిధి: ముత్యాలమ్మా తల్లి.. చల్లంగ చూడ మ్మా... అంటూ భక్తులు తెల్లవారుజాము నుంచే 6వ వారులో ఊరచెర్వు వద్ద ఉన్న పెద్ద ముత్యాలమ్మను పెద్ద ఎత్తున దర్శించుకుని మొక్కులు చెల్లించారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించే ముత్యాలమ్మజాతర ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పెద్ద ముత్యాలమ్మ తల్లిని పట్టువస్త్రాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా స్థానిక బొడ్రాయి సమీపంలో కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించారు. డప్పుల నత్యాలతో, సాంప్రదాయ పద్ధతిలో పట్టణంలోని ప్రముఖులు, రైతులు యువకులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యూలైన్ ద్వారా ముత్యాలమ్మ తల్లి నిదర్శించుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి తీర్థప్ర సాదాలు, మొక్కులు చెల్లించారు. రంగురంగుల కాగితాలతో, పట్టుచీరల తో ఏర్పాటు చేసుకున్న ప్రభలను అందంగా తీర్చిదిద్ది, విద్యుత్‌ధీపాలతో అలంకరించి డీజే నృత్య ప్రదర్శనతో అత్యంత ఉత్సాహంగా ముత్యాల మ్మ దేవాలయం చుట్టూ ప్రభబండ్లను తిప్పారు. వర్షాలు బాగా కురవా లని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండా లని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశా రు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు... ముత్యాలమ్మ జాతర సం దర్భంగా అమ్మవారిని ఆదివారం ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సై దిరెడ్డి, మున్సిపల్ గెల్లి అర్చనరవి దంపతులు, వైస్‌చైర్మన్ జక్కుల నాగే శ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్స్ ములకలపల్లి రాంగోపి, దొంగరి మంగమ్మవీరారెడ్డి, గుండా ఫణిరాంరెడ్డి, అమరబోయిన సతీష్, కుంట ఉపేంద్రసైదులు, జక్కుల శంభయ్య, చిలక బత్తిని సౌజన్యధనుంజయ, యరగాని గుర్వయ్య, కేఎల్ఎన్‌రావు, వీర్లపా టి గాయత్రిభాస్కర్, కొమ్ము శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, నాయకులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, యరగాని నాగన్న, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు గుండా ర మేష్, వేముల నర్సయ్య, కంచర్ల అరవిందరెడ్డి, తండు ప్రసాద్, పొనుపా టి అశోక్, అమ్మవారిని దర్శించుకున్నారు. పోలీస్‌బందోబస్తు..... ముత్యా లమ్మ జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని సెంటర్‌లలో బందోబస్తు ఏర్పా టు చేసి భక్తులు వచ్చే మార్గం ఒక వైపు, ప్రభబండ్లు వచ్చేందుకు ప్రత్యేక రూట్లు ఏర్పాటు చూసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్య లు తీసుకున్నారు. ఈ బందోబస్తులో హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు ఘననివాళి

- కలెక్టరేట్‌లో నివాళులర్పించిన బిసి సంక్షేమ అధికారి ఇందిర

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (మనంప్రతినిధి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని బిసి సంక్షేమ అధికారి ఇందిర తెలిపారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, పెత్తందారి వ్యవస్థకు, దొరల పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. మహిళ అయి ఉండి కూడా ప్రజల హక్కుల కోసం ఎలుగెత్తి చాటారని చెప్పారు. దొరల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏ ఓ గన్యా, బిసి సంగ నాయకులు చిటికెన ముసలయ్య,ముదిగొండ రాంబాబు, సుంకర అజిత్ కుమార్, పోలోజు రాజేశ్వరి, పోగుల లక్ష్మీనారాయణ, మాడిశెట్టి శ్రీనివాస్, కొదుమూరి సత్యనారయణ, ముదురుకొళ్ళ కిషోర్, గుమలాపురం సత్యనారాయణ, శనిగారపు శంకర్, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది తడితరులు పాల్గొన్నారు.

టిపిఈటిసి జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్ ప్రమాణ స్వీకారం

భద్రాచలం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): నియోజవర్గ ప్రైవేట్ ఎల్లక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ టి పి ఈ టి సి (బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం)అధ్యక్షులు చుక్క సుధాకర్ జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై ఎలక్ట్రిక్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తిసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నావంతుగా 3 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. తదుపరి బిల్డింగ్ నిర్మాణం ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నిర్మాణం చేపడతానని అన్నారు. అర్హులైన వారికీ బీసీ బంధు, దళిత బంధు వచ్చేవిదంగా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన చుక్క సుధాకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు చిన్నోజు రాజేశ్వర్ రావు ,జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నర్మెట్ట, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం పోచమ్మ మైసమ్మలకు నైవేద్యంతో పాటు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. పాడిపంటలు సమద్ధిగా పండాలని పిల్లాపాపలను చల్లంగా చూడాలని భగవంతున్ని వేడుకున్నా రు. పోచమ్మ మైసమ్మలకు జంతు బలులిచ్చి మొక్కలను తీర్చుకున్నారు.

సింహం చెంతకు పంతులు

- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన మృత్యుంజయం
- రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు
- 'మనం' చెప్పిందే జరుగుతోంది

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): బిజెపి, కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీల్లోని అసమ్మతి వాదులు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వైపు చూస్తున్నారన్న 'మనం' కథనం కట్టుకథ కాదని తేలింది. ఆదివారం 'మనం' ప్రచురించిన 'ప్రధాన పార్టీలకు సింహం ముప్పు' అన్న కథనం వాస్తవ రూపాన్ని ప్రతిబిం బించింది. మనం విశ్లేషించిన విధంగానే ప్రధాన పార్టీలకు చెందిన నా యకులు ఎఐఎఫ్‌బి వైపు వరస కట్టనున్నారు. ఈ నేపథ్యంలో మొట్టమొ దటి సారిగా కరీంనగర్

మాజీ శాసనసభ్యులు, సీనియర్ నేత కటుకం మృత్యుంజయం ఆదివారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఇంత కాలం భారతీయ జనతా పార్టీలో పనిచేసిన ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లోపాయికార ఒప్పందంతో రాజకీయాలు చేస్తున్నాయని పే ర్కొంటూ రెండు రోజుల క్రితమే బిజెపిని వీడారు. ఆయన గతంలో కాం గ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేశారు. డిసిసి అధ్యక్షులుగా ఉమ్మడి కరీంనగ ర్ జిల్లా వ్యాప్తంగా తనదైన చెరగని ముద్ర వేశారు. అనంతరం బిజెపి లో చేరి ఎన్నికల సందర్భంగా డివిజన్లకు, నియోజకవర్గాలకు ఇంచార్జీగా వ్యవహరించి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలక పాత్ర పోషిం చారు. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలకు పొసగక, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం ఎఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి బండ సురేందర్ రెడ్డితో కలిసి కలకత్తాకు వెళ్లిన పంతులు, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి దేవరాజన్‌తో సంప్రదింపులు జరిపారు. అనం తరం సురేందర్‌రెడ్డి నేతృత్వంలో దేవరాజన్ మృత్యుంజయంకు కండు వా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కటుకం మృత్యుంజయంకు కీలక బాధ్యతలు అప్పగి స్తూ ప్రకటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు పంతులు చేరిక హాట్ టాపిక్‌గా మారింది.

11వ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసనలు

మంచిర్యాల, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపడుతోన్న నిరసన దీక్షలు ఆదివారంతో 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆదివారం స్థానిక ఐబి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేతబూని, పాటలు, నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపడుతోన్న ఆందోళనకు ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి మేకల దాస్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్):గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కిషన్‌రావుపేట గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి పట్ల వివక్ష కొనసాగిందని, తెలంగాణ ఆవిర్భావం తర్వాత గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరుస్తుందన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు నిధుల మంజూరుతో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ధర్మారం మండలంలోని మేడారం రిజర్వాయర్ నుంచి డి83 కెనాల్‌తో వెల్గటూర్ మండలంలోని 13 గ్రామాలు సస్యశ్యామలం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ మెరుగు కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వేంకటేష్, ఎంపిటిసి సభ్యులు జ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్, నాయకులు గాజుల బానేష్, కుమ్మరి వేంకటేష్, పూదరి రాజేందర్, బోగే రాజయ్య, సతీష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మానకొండూరు బిజెపి అభ్యర్థిత్వానికి ప్రవీణ్ దరఖాస్తు

మానకొండూరు, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి బరిలో నిలిచేందుకు మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గీత కార్మిక జిల్లా కన్వీనర్ పూదరి రమణగౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణాచారి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కూన మహేష్ ముదిరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంగల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు కంది రాజిరెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఎదులాపురం అశిన్ తేజ, కార్యదర్శి ఆసరి రమేష్ యాదవ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మర్రి అంజి, నాయకులు బల్ల అంజిముదిరాజ్, హరికాంత్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ బిజెపి అభ్యర్థిత్వం కోసం బొమ్మ, జెఎస్సార్, కోమటిరెడ్డి దరఖాస్తులు

చిగురుమామిడి, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలు ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ ముగ్గురు నాయకులు కలిసి ఒకే సారి రాష్ట్ర నాయకత్వానికి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ముగ్గురిలో ఎవరికి అవకాశం వచ్చినా, కలిసికట్టుగా విజయం కోసం పాటుపడతామని చెప్పారు.

రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): రైతాంగానికి ఎల్లప్పుడు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవననిర్మాణానికి కౌశిక్‌రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమ కోసం 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు రైతుభీమా, ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటు, సాగు నీటి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కెసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండలంలో సొసైటీ భవనం ఉండాలనే ఉద్దేశంతో కోటి 40లక్షల వ్యయంతో భవనం,గోదాం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రుణమాఫీ రెండు దఫాలుగా సుమారు 17వేల కోట్ల రూపాయలు చేశారనిఅన్నారు. రాబోయే రోజుల్లో దేశానికి కెసీఆర్ ప్రధానమంత్రిగా కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నీల కుమారస్వామి, జున్నూతుల సునీత మల్లారెడ్డి, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, కోమల్‌రెడ్డి, బండ సుజాత కిషన్‌రెడ్డి, ఉపసర్పంచులు రామగుండం రాజ్‌కుమార్, తాడిచెర్ల కొంరయ్య, భానుచందర్, సింగిల్‌విండో డైరెక్టర్లు మ. దుసూదన్‌రెడ్డి, సమ్మిరెడ్డి, కావ్యశ్రీనివాస్‌రెడ్డి, రాములు, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి.యాసిన్, రైతులు పాల్గొన్నారు.

పుట్ట మధు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

- ఎంపిపి జక్కుల ముత్తయ్య సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్

ముత్తారం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ పారుపల్లి శాల గుండ్లపల్లి కి చెందిన పదిమంది బిఆర్ఎస్ పార్టీ పుట్ట మధుకర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎంపిపి జక్కుల ముత్తయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు.పార్టీలో చేరుతున్న వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ఈ ప్రాంతంలోని పేద విద్యార్థులకు హైదరాబాదులో చదువుకోవడం కోసం ఫ్రీగా హాస్టల్ వసతి కల్పించి చదివించేందుకు కూడా పుట్ట మధన్న ప్రాణాలికలు సిద్ధం చేశారు. ఇంతకీ ముందు చేపట్టిన మధ్యాహ్న భోజనం మంథనిలోని పేద విద్యార్థులకు ఫ్రీగా బస్సు పాసు సౌకర్యంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కి అండగా నిలిచి ఆయన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీ జెండా ఎగరడం మదన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప,యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్,అల్లువోజు రవీందర్,సంకె కుమార్,నిమ్మతి రమేష్,నాంసాని సమ్మయ్య, తిత్తుల శ్రీనివాస్,దుబాసి శ్రీనివాస్,ఓడేడు ఎంపిటిసి కిషన్‌రెడ్డి, ముత్తారం ఎంపిటిసి రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచి కెసిఆర్ పాలన

- రామగుండం ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): సిఎం కెసిఆర్ పాలన యావత్ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభివర్ణించారు. ఆదివారం స్థానిక అడ్డగుంటపల్లిలో నిర్వహించిన గృహ నిర్మాణ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణ కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి వారి కుటుంబాల కోసం శ్రమిస్తారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ముందుగా వారికి అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రమాదం అంచున పనిచేసే కార్మికులకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తామని చెప్పారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతమంతా సర్వనాశనమైందని, మళ్లీ ప్రజలను మోసగించేందుకు ఎన్నికల సమయంలో ముందుకు వస్తున్నారని వ్యాఖ్యానించారు. మోసపూరిత వాగ్దానాల వలలో పడకుండా, కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి తమకు అవకాశమివ్వాలని చందర్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, బాలరాజ్‌కుమార్, నాయకులు మాదాసు రామమూర్తి, నరోత్తంరెడ్డి, శశికుమార్, నారాయణ దాసు మారుతి, పరమేష్, సిద్ధేశ్వర్, రాజు, ఓదెలు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో రజకసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పోస్టాఫీస్ ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజకసంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రజకసంఘం నాయకులు, పురప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిట్టూరి శ్రీనివాస్‌తో పాటు పలువురు చాకలి ఐలమ్మ సేవలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ ఆసలు పేరు చిట్యాల ఐలమ్మ అని,ఆమె ఎన్నో సాయుధపోరాటాలలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చురుకుగా పనిచేసి ఎన్నో ఎదురుదెబ్బలను ఎదుర్కొందన్నారు అని చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక అధునికి పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆమెను ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రస్తుత యువత స్త్రీలకు,భావితరాలకు దిక్ సూచిగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి గుణపతి, వేగోలం అబ్బయ్యగౌడ్, ముత్యం రమేష్,కొత్తకొండ శ్రీనివాస్, నిట్టూరి ఆనంద్, మైలారం మధురయ్య, తోటపల్లి సంతోష్, చాతల శివ, దీపక్, శ్రీనివాస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

వీణవంక, సెప్టెంబర్ 10, (మనంన్యూస్): మండలంలోని చల్లూరుగ్రామం నుండి వీణవంకకు వెళ్తేన్న ఇసుక లారీ ఆదివారం మధ్యాహ్నం ఐలాబాద్ గ్రామం వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. 108కి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రధాన రహదారిపై అతివేగంగా వెళ్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్లపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను కోరారు.

దరఖాస్తులు అందజేత

వీణవంక, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా ఈటలరాజేందర్ ,గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థినిగా ఈటల జమున ల తరుపున ఆదివారం హైదరాబాద్‌లోని బిజేపి రాష్ట్ర కార్యాలయంలో మండల నాయకులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి, శ్రీరాములపేట, మల్లన్నపల్లి గ్రామాల సర్పంచులు గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి ,కొల్లూరి సంధ్య బాపురావు, బొబ్బల విజయ రెడ్డి, భేతిగల్ గ్రామ ఎంపీటీసీ మోరెస్వామి, బిజేవైఎం నాయకులు దాగు అశోక్‌రెడ్డి, బొబ్బల కర్ణాకర్‌రెడ్డి, అరుణ్, హుస్మాని యా యూనివర్సిటి విద్యార్థి నాయకుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ బిజెపి అభ్యర్థిగా లక్ష్మారెడ్డి దరఖాస్తు

కరీంనగర్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): రాబోయే శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేసేందుకు బిజెపి నగర పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆయన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలోని అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పిఆర్టీయు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా 25 ఏళ్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండు సంవత్సరాలు పని చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో ఉపాధ్యాయ పోరాట సమితి టిటిజెఎసిలో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం బిజెపి విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల రాష్ట్ర సెల్ కో- చైర్మన్‌గా పనిచేస్తున్నారు.

బిజెపి నుంచి సిరిసిల్ల స్థానం కోసం సుజాతారెడ్డి దరఖాస్తు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశమివ్వాలని కోరుతూ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పోతుగంటి సుజాతరెడ్డి ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట మహిళా మోర్చా నాయకులు పద్మజారెడ్డి, లతారెడ్డి, రాధ, లక్ష్మి, అక్షయరెడ్డి, కుమార్‌లు ఉన్నారు.

పాలకుర్తి ప్రజలు ఎటువైపు? ఝాన్సీని గెలిపిస్తారా?

- మళ్లీ గులాబీకే పట్టం కడతారా...??

పెద్దవంగర, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : ఎన్నికలు అనగానే కొన్ని నియోజకవర్గాలపై అందరికీ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. ఆ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తారు, ఎవరు గెలుస్తారు అని ఆసక్తితోఎదురుచూస్తూ ఉంటారు. అటువంటి నియోజకవర్గాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పాలకుర్తి నియోజకవర్గం ఒకటి.ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకులందరూ పోటీ చేసి, విజయం సాధించారు. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ తరపు న ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గం 1998లో ఏర్పాడిన మొదటిసారి టిడిపి తరపున నెమరుగొమ్ముల సుధాకర్ రావు,2004 లో టీఆరెఎస్ తరపున దుగ్యల శ్రీనివాస్ రావు గెలిచినా కాంగ్రెస్‌లో చేరారు. 2009, 2014లో టిడిపి నుండి, 2018లో టీఆరెఎస్ నుండి ఎర్రబెల్లి దయాకర్ రావు మూడు సార్లు గెలిచి మంత్రిగా కొనసాగుతున్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా ముందుకు పనిచేస్తూ దూసుకుపోతున్నారు. కాకపోతే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ప్రజలలో స్థానిక నాయకులలో తీవ్ర వ్యతిరేకత ఉందనే ప్రచారం జోరుగా సాగుతున్నది.

దాంతోపాటు సొంత గూటిలోనే అసంతృప్తి సెగలు ఎక్కువై పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి

ప్రవీణ్ రావు మద్దతు ఎవరికీ..?

పాలకుర్తి నియోజకవర్గంలో 2004 నుండి నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మద్దతు ఇచ్చినవారే గెలుపొందారనే టాక్ ప్రచారంలో ఉంది. 2004లో దుగ్యాల శ్రీనివాస్ రావుకి, 2009, 2014, 2018 లో ఎర్రబెల్లి దయాకర్ రావుకి మద్దతు ఇచ్చి వారి గెలుపుకు సహాయ పడ్డారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఝాన్సీ రెడ్డి బరిలో నిలబడబోతున్నారు, మంచి పేరు, సేవ గుణంతోపాటు ఆమె చేసిన సేవ కార్యక్రమాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. దీంతో క్యాడర్, అసంతృప్తులు మొత్తం ఝాన్సీకి సపోర్ట్‌గా కాంగ్రెస్ ను ఈసారి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు వర్గం, అభిమానులు కాంగ్రెస్ కే మొగ్గుచూపుతున్నట్లు విశ్వనీయ సమాచారం. మరి ప్రవీణ్ రావు ఎవరికీ మద్దతు ఇస్తారో మరికొద్ది రోజుల్లో తేలనుంది.

చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- ఐలమ్మ పోరాటాన్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10, (మనంప్రతినిధి) : దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నేటితరం యువకులు, మహిళలకు స్ఫూర్తి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక శేషగిరిభవన్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఐలమ్మ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భక్తి కోసం, తెలంగాణ విముక్తికోసం చాకలి ఐలమ్మ అలుపెరగని పోరాటాలు చేసిందని, ఆనాటి భూసామ్య వ్యవస్థ, కట్టుబాట్లు, సామాజిక పరిస్థితులపై స్పందించిన ఆమె పెత్తందారి వ్యవస్థపై పోరాటానికి నాందిపలికి ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అగ్ర కులాలు, పెత్తందారుల పెత్తనానికి ఎదురునిలిచి పోరాడిన ధీరశాలి ఐలమ్మ అని, నమ్మిన సిద్ధాంతం కోసం తన అఖరి శ్వాస వరకు పోరాటం చేసిందని గుర్తు చేశారు. వెనుకబడిన సమాజ వెలుగురేఖ చాకలి ఐలమ్మ చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. నాటి త్యాగదనులు, పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన భాద్యత, వారి ఆశయాలన సాధనకోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, నాయకులు గోనె సురేష్, కె.సోమయ్య, బిటెక్ శ్రీను, మోహన్, కారం రమేష్, యాకూబ్, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

మునుకుళ్ల మేజర్ కాల్వకు గండి

- గతంలో మూడుసార్లు ఇదే తంతు
- ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారంటున్న రైతులు

కల్లూరు, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కావాలనే ఉద్దేశపూర్వకంగా కాలువకు గండి కొట్టి రైతులను నష్టపరుస్తున్నారని మండల పరిధిలోని చంద్రుపట్ల, రఘునాథబంజర కు చెందిన రైతులు ఆవేదన చెందుతున్నారు. ఒక్కసారి జరిగిందంటే ఏదో పొరపాటుగా జరిగిందని అనుకోవచ్చు. ఇప్పటికి మూడుసార్లు గండి కొట్టటంతో, దుండగుల పైశాచిక ఆనందానికి రైతులు బలైపోతున్నారని అంటున్నారు. రఘునాథ బంజర దగ్గర మధిర మెయిన్ కెనాల్‌కు అనుసంధానంగా ఉన్న మునుకుళ్ళ మేజర్ కాలువ కట్టకు గుర్తుతెలియని దుండగులు గండికొడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నియమ నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నీటి చోరీకి పాల్పడుతూ కాలువకు గండి పెడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆరోపించారు. సాగర్ కాలవను నిరంతరం పర్యవేక్షించే అధికారులు ఎందుకు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కాని పరిస్థితని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రైతులు పంట నష్టపోకుండా పొలాలకు నీరు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ఉంటే కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు దుర్వినియోగం అవుతుందని అంటున్నారు. కాలువలకు గండి పెట్టవలసిన అవసరం ఏంటి? వ్యక్తిగత ప్రయోజనాలేమైన ఉన్నాయా? ఇంతకు దుండగులు ఎవరు? నీటితో మునిగిపోయిన పొలాలకు నష్ట పరిహారం చెల్లించేది ఎవరు? జాడ తెలిస్తే దుండగులపై చర్యలేమిటి? గట్లపై గండ్లు పడుతున్నాయని ఆవేదన చెందుతున్న రైతులకు భరోసా ఏంటి?రఘునాథ బంజర, చంద్రుపట్ల గ్రామానికి చెందిన కొంతమంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చంద్రుపట్ల గ్రామానికి చెందిన రైతులు ఎన్ఎస్ పి కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులను ఫోన్‌లో సంప్రదించగా క్షేత్రస్థాయిలో విచారించి దుండగులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విషయంపై డిఇఇ రత్నాకర్ ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ వెంటనే గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని, కాలువకు గండిపెట్టిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గతంలో మూడుసార్లు జరిగిన పట్టించుకోని అధికారులు ఈసారైనా కాలువ గండిని పూడ్చి, దుండగలపై చర్యలు తీసుకుంటారో, లేదో వేచి చూద్దాం.

మెరుగైన వైద్య సేవలందించాలి

- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు

తొర్రూరు, సెప్టెంబర్ 10,(మనం న్యూస్): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రుల నిర్వాహకు లు కృషి చేయాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాక ర్ రావు అన్నారు. డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రిత హాస్పిటల్‌ను హాస్పిటల్ వైద్యులు డా.ఎన్ వెంకన్న నాయక్, డాక్టర్ సుప్రితల సమక్షంలో ఉషా దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులు అందుబాటులోకి రావడం, నాణ్యమైన వైద్యం ప్రజలకు అందడం గర్వకారణమని తెలిపారు. గతంలో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, హనుమకొండ, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని.. ఇప్పుడు తొర్రూరు వంటి ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్యం అందుతుందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఆసుపత్రులు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆయుష్షును పెంచుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి చెందిన వైద్యులు సుప్రిత హాస్పిటల్ పేరిట తొర్రూరులో ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ పసుమర్తి శాంత, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డా. నాగవాణి, కౌన్సిలర్ గుగులోతు శంకర్, నాయకులు టీకూ నాయక్, భీకూ నాయక్, జాటోతు రమేష్, స్వామి నాయక్, స్థానికులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తికి నిలువెత్తు నిదర్శనం వీరనారి చాకలి ఐలమ్మ

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్గొరి రామలింగం

తొర్రూరు, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు స్త్రీ శక్తికి నిలువెత్తు నిదర్శనం వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని, ప్రతి ఒక్కరూ ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్గొరి రామలింగం, జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభ ను తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభకు విశిష్ట అతిథిగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు, భరసా రాష్ట్ర నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఐలమ్మ వర్ధంతి సభలో చేతివృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, నల్గొరి రామలింగం, పున్నం సారయ్యలు మాట్లాడుతూ ఒకప్పటి చెన్నూరు నియోజకవర్గం ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గంలోనీ కిష్టాపురం గ్రామంలో పుట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేసిన యోదురాలు చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. రజక వృత్తిదారులంతా ఐక్యంగా ఉండి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో తమ హక్కులను సాధించుకోవడానికి ఉద్యమించాలన్నారు. రాష్ట్ర రాజధాని ట్యాంక్‌బండ్ పై, తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలలో వీరనారి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, సహాయ కార్యదర్శి చింతల మధు, సంఘం నాయకులు లోకుంట్ల రాములు, సంతోష్, రామకృష్ణ, రాజు, కార్తీక్, చింతల వెంకన్న, సైదులు, ఉప్పలయ్య, బిక్షం, మురళి, అంజయ్య, కృష్ణ, నరేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరాలిచ్చేందుకే తెలంగాణకు సోనియమ్మ రాక!

- 17న పది లక్షల మందితో సభ విజయవంతానికి ఏర్పాట్లు
- ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులందరూ తరలిరండి
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి
- పాలేరు, మధిర, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో పర్యటన

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం బ్యూరో) : తెలంగాణ ప్రజానీకానికి వరాలిచ్చేందుకే తెలంగాణకు సోనియమ్మ వస్తున్నారని... ఈ సభను పది లక్షల మందితో విజయవంతం చేసేందుకు టీపీసీసీ నేతృత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో, మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం, ఖమ్మంనియోజకవర్గం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో, వైరా నియోజకవర్గంలోని కొణిజర్ల, వైరా పట్టణాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాబోవు ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే సంక్షేమ పథకాల వివరాలను తద్వారా తెలంగాణ ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను వివరించేందుకు ఈనెల 17వ తేదీన హైదరాబాద్ కు వస్తున్నారన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజల కోసం ఐదు డిక్లరేషన్లు ప్రకటించి స్పష్టమైన హామీ ఇవ్వగా అధికారంలోకి వచ్చాక అమలు చేసే మరికొన్ని వరాలను సోనియమ్మ ప్రకటించనున్నారని తెలిపారు. పది లక్షల మందితో ఈ సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ లక్షలాదిగా తరలివచ్చి ఈ సభ దిగ్విజయంలో తమ వంతు కీలక పాత్ర పోషించాలని పొంగులేటి పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మెనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి, కార్పొరేటర్ మలీదు జగన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, దేవరపల్లి అనంత రెడ్డి, గుమ్మా రోశయ్య, బాణాల లక్ష్మణ్, షేక్ ఇమామ్, కల్లెం వెంకట్ రెడ్డి, గోనె భుజంగ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గురుమూర్తి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పరికపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

విజయవంతమైన నెల నెల వైద్య శిబిరం

- 181 మంది రోగులకు వైద్య సేవలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 181 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, గ్యాస్ ట్రబుల్ జబ్బులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ (చెవి మొక్కు గొంతు ప్రత్యేక వైద్యులు), డాక్టర్ హస్నద్ బాబా (ఎంబీబీఎస్) రోగులకు వైద్య సేవలు అందించారు. 85 మంది షుగర్ వ్యాధిగ్రస్తులకు, 28 మందికి చెవి ముక్కు గొంతు సమస్యలకు, 36 మందికి సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించగా మరో 32 మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. నేలకొండపల్లి గ్రామీణ వైద్యుల సంఘం నుండి బండి పుష్పలత, నాగేశ్వరరావు, తానీషా, రోగులకు బీపి చెకప్ చేయగా, వసుంధర ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఈగ అనిల్ కుమార్, విద్యార్థులు షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ జి ఆర్ సేవ కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ నెల నెల వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీటికి అనుబంధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రతినెలా సహకరిస్తున్న దాతలకు, డాక్టర్లు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐఎఖ సేవాకమిటీ సభ్యులు కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, శీలం అప్పారావు, దండ సూర్యనారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, అపర్ణ, సతీష్, యం. నరసిం హారావు, భార్గవ, మల్లికార్జున్ వాలంటీర్లుగా సహకరించారు.

సీసీ రోడ్లతో గ్రామాలకు మహర్దశ

కురవి, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): కేసీఆర్ ప్రభుత్వంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్.రెడ్యానాయక్ సహకారంతో సీసీ రోడ్ల కల నెరవేరుతుందని బారాస జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, సర్పంచ్ బజ్జురి జ్యోత్స్న వెంకట్ రెడ్డి అన్నారు. కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సీఎం నిధుల ఎస్ డి ఎఫ్ నుండి 10 లక్షల రాజపాయలతో మంజూరీ అయిన సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ లింగన్న, పార్టీ అధ్యక్షులు వీరమల్లు,మండల నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న,వార్డుమెంబెర్ నూకల నాగన్న,ముఖ్య నాయకులు సోమప్ప, ఉపేందర్, మధుసూదన్, పిచ్చయ్య, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు..

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి

- భూ పోరాటం కొనసాగాలి
- వర్ధంతి సభలో సాధుల శ్రీనివాస్

మహబూబాబాద్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని భూ పోరాట కేంద్రంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య ,ఆకుల రాజు, హాజరు కాగా బానోతు వెంకన్న అధ్యక్షత వహించగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని పేర్కొన్నాను. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదన్నారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తికు లాల వారు అమరులయ్యారన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పట్టణ కమిటీ సభ్యులు యమగని వెంకన్న ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నక్క సైదులు టౌన్ నాయకులు కొమ్ము శ్రీను నూనె శ్రీను మచ్చ వెంకన్నభూ పోరాట కేంద్రం టీం లీడర్లు సభ్యులు గుడిసేవాసులు ప్రజలు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా బీజేపీకే యువత మద్దతు

- బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్

తొర్రూరు, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): దేశవ్యాప్తంగా బీజేపి పార్టీకి, భారత ప్రధాని నరేంద్ర మోదికి యువత మద్దతు అధికంగా ఉందని అనేక సర్వేల్లో ఇది స్పష్టమైందని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బచ్చు సురేష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ యువజన విభాగము భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తొర్రూరు రూరల్ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యువ మోర్చా అధ్యక్షులుగా కొండ రాజు (వెంకటాపురం) ప్రధాన కార్యదర్శులు గా బేతమళ్ళ దీపక్ (పోలేపల్లి), కొమ్ము రేవంత్ (వెళికట్ట) ఉపాధ్యక్షులు బండారి సాయి (మాటేడ్) కొమ్ము రాజు (వెలికట్ట) లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షుడు కొండ రాజు మాట్లాడుతూ యువతను సమీకరిస్తూ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాం చందర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్య క్షుడు సిరికొండ సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమ య్య బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల అధ్య క్షుడు బచ్చు సురేష్ బీజేపీ కార్యదర్శి రచ్చ కుమార్, పైండ్ల రాజేష్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రవణ్ లకు ఈ సం దర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడి యా నియోజకవర్గ కో కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ ప్రసాద్, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు సమిష్టిగా నిర్వహించాలి

- ఉత్సవ కమిటీకి సలహాలు సూచనలు చేసిన ఎస్ఐ

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్)ః మండలానికి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఎస్ఐ రాజ్ కుమార్ పలు సూచనలు చేశారు. మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా మండపాలలో ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కచ్చితంగా పోలీస్ వారి పర్మిషన్ తీసుకోవాలని, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారుల నుండి డిడి కట్టి అనుమతులు పొందాలని, మండపాలను రోడ్డుకు అడ్డంగా వేయరాదని, మైక్ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. అసభ్య నృత్యాలు చేయడం,బలవంతపు చందాలు వసూలు చేయడం వంటి అంశాలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఊరేగింపు నిర్వహన సమయం ముందుగానే పోలీస్ స్టేషన్లో తెలపాలన్నారు. నిమజ్జనానికి పిల్లలను తీసుకు వెళ్ళవద్దన్నారు. మతాలకు అతీతంగా ఈ పండుగ జరుపకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ నాగబిక్షం, వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అలుపెరగకుండా పర్యటిస్తున్న వనమా

- పలు వార్డులలో రూ.17 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆరుగురు సీఎంలు దగ్గర పనిచేసిన అనుభవం ఉంది
- కొత్తగూడెంతో విడదీయలేని బంధం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10, (మనం ప్రతినిధి)ః కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అలుపెరగకుండా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించబడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అలుపెరగకుండా పర్యటిస్తున్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామాటాకీసు, మధురబస్తి, సన్యాసి బస్తి, ఎం పవర్ బస్తి ప్రాంతాల్లో ఎంఎల్ఏ వనమా సుడిగాలి పర్యటన చేసి, సుమారు 17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా కొత్తగూడెంను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నాని అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే బిఆర్ఎస్ లక్ష్యమని వనమా తెలిపారు. మొత్తం215 కోట్ల మంజూరుతో కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు మహర్దశ పడుతోందని, కొత్తగూడెం నియోజకవర్గంలో శాశ్వత అభివృద్ధి తనతోనే జరిగిందని, తాను హయాంలోనే రైల్వే అండర్ బ్రిడ్జి, మొర్రేడు బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి కట్టించానని, 10 వేల మందికి ఎంతో చారిత్రాకమైన క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేసానని వనమా తెలిపారు. ఎంతో కష్టపడి కొత్తగూడెంకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేయించానని వనమా తెలిపారు.

6 గురు సీఎంల దగ్గర పనిచేసా....

ఆరుగురు ముఖ్యమంత్రుల దగ్గర పని చేసానని, సంక్షేమ పథకాల అమలులో సిఎం కెసిఆర్ గిన్నీస్ రికార్డు సృష్టించారని, తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వాలన్నది తన ధ్యేయమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా తీర్చడమే కాకుండా, ఇవ్వని వాగ్దానాలను సైతం అమలు పరుస్తున్నానని ఎంఎల్ఏ వనమా స్పష్టం చేశారు. రాష్ట్రంలో 46 లక్షల మంది పేదలకు పెన్షన్ ఇస్తున్నామని, 3 లక్షల 50 మందికి రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా అర్హులైన పేద వారికి కూడా త్వరలో రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు.

వనమా అంటేనే కొత్తగూడెం..

వనమా అంటేనే కొత్తగూడెం, కొత్తగూడెం అంటేనే వనమా అని, చావైనా బతుకైనా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతోనేనని వనమా పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని, ఓడినా గెలిచినా కొత్తగూడెం నియోజకవర్గానికి పనిచేస్తున్నానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నానని వనమా తెలిపారు. కొత్తగూడెంలో పర్యటించిన ఎంఎల్ఏ వనమాకు అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసారు. వనమా పలుచోట్ల మహిళలతో డ్యాన్సు చేసారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కౌన్సిలర్లు వేముల ప్రసాద్, కోలాపూరి ధర్మరాజు, అంబుల వేణు, తంగెళ్ల లక్ష్మణ్, ఆమనీ, నేరెళ్ళ సమాక్య, కో ఆప్షన్ సభ్యులు కనుకుంట్ల పార్వతి, దుంపల అనురాధ, దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఓఓ శ్రీను, పోస్ట్ ఆఫీసు వాసు, బొందుగుల శ్రీధర్, బి.శ్రీను, హైమత్, మున్నా, ఈశ్వర్, షాబుద్దీన్, బోయ లక్ష్మణ్, కనుకుంట్ల నికిల్, పిల్లి కుమార్, సాంబరెడ్డి, యుసూఫ్, సుందర్ రాజ్, మసూద్, వాజీద్, బాలాజీ నాయక్, సురేందర్, పురుషోత్తం, కొయ్యడ శ్రీను, రాజేందర్, సాయి, పృద్వీ, ఆసీఫ్, అజిత్, రబ్బాని, సాంబయ్య, ఉమ, చోటేబాబు, బడేబాబు, విల్సన్ బాబు, ఆయిలు, దాము, పోస్టు ఆఫీసు కిరణ్, కూరపాటి సుధాకర్, నాగరాజు, సందీప్, పిడుగు శ్రీను, మేరుగు అనసూర్య మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు నిజమైన నివాళి

- సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి అమరజీవి చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళ్ళరించారు.ఆనంతరం జరిగిన సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెం॰టేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, మెరుగు రమణ, విష్ణు, బషీర్, శీలం నర్సింహ రావు, నాయకులు భూక్యా శ్రీను, బోడపట్ల సుదర్శన్, టీ.యల్.నర్సయ్య, మాచర్ల గోపాల్, గణపతి, విప్లవకుమార్, డాక్టర్ భారవి, యస్.కె. అప్జల్, జె.నాగేశ్వరరావు, భాగం అజిత, బేగం, నాదెండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్

- 14వ డివిజన్‌లో 'మువ్వా' ప్రచారం

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు 14వ డివిజన్‌లో ఆదివారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి గడపకు తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు మూడునెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు మంత్రి నివాళి

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆదివారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం పాలనకు, విసునూరు దేశ్ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె అనాడు చేసిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని మంత్రి అన్నారు. చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ.. ఆనాటి దేశ్ముఖ్లు, రజాకార్ల గుండెల్లో దడ పుట్టించాయన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టిన మహనీయురాలు ఐలమ్మ అని మంత్రి పువ్వాడ కీర్తించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసి కృష్ణ, కార్పొరేటర్‌లు బిజి. క్లెమెంట్, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు, అమర గాని వెంకన్న, ఎస్కె షకీన, తాజుద్దీన్, టి. బ్రహ్మం, మేకల సుగుణారావు, రెగళ్ల కొండల్ రావు, శ్రీలక్ష్మి, ఎన్. శ్రీనివాసరావు, కణతాల నర్సింహరావు, మేకల సుగుణ రావు, జక్కుల వెంకట రమణ, కనతాల నరసింహారావు,

పేట్లరి విజయ్ కుమార్, సిద్దా సాహెబ్, చిక్కుళ్ళు నాని, ఎం.సుగుణ, కుదురుపాక నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి, డివిజన్ ఆఫీసర్ ఈదయ్య, ఏవో మాధవి, బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయ అంగీకారం

- మోడీకి ఇండియా పోబియా
- మణిపూర్ మంటల వెనుక అమిత్‌షా
- హత్యకేసులో జగన్, లిక్కర్ కేసులో కేసీఆర్ లొంగిపోయారు
- చంద్రబాబు పట్ల డెకాయిట్స్‌లా వ్యవహరిస్తున్న సిఐడి
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం బ్యూరో): రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పేర్కొన్నారు. దేశంలో విపక్షకూటమి ఇండియా ఏర్పడిన తరువాత ప్రధాని మోడీకి ఇండియా పోబియా పట్టుకుందని ఆరోపించారు. ఇండియా కూటమి ముంబాయి సమావేశంలో నిర్మాణ స్వరూపం తీసుకున్న తరువాత వెంటనే మోడీకి ప్రత్యేక సమావేశాలు గుర్తుకొచ్చాయని విమర్శించారు. ఆదివారం ఖమ్మంలోని సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా లేని మహిళా బిల్లు ఇప్పుడే గుర్తుకొచ్చిందని, ఎజెండా లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఏకకాల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ బావిస్తున్నదని ఫెడరల్ వ్యవస్థ కలిగిన భారతదేశంలో జమిలీ ఎన్నికలు సాధ్యం కావన్నారు. ఇండియాకూటమి మరింత బలపడకముందే ఎన్నికలకు పోవాలని బీజేపీ ఆలోచిస్తుందన్నారు. డిశంబర్‌లో ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాలతోపాటు, ఏప్రిల్‌లో జరిగే 5రాష్ట్రాలు పార్లమెంట్ ఎన్నికలు కలిపి జరపాలని బీజేపీ బావిస్తుందన్నారు. ఓటమి భయంతోనే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. మణిపూర్ మండల వెనుక అమీత్‌షా ఉన్నాడని మణిపూర్ సహజ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టే క్రమంలోనే గిరిజన తెగల మధ్య చిచ్చురేపారన్నారు. తెలుగు ప్రజలను బీజేపీ మోసం చేసిందని రెండు రాష్ట్రాలలో విభజన హామీలను అమలు చేయలేదన్నారు. దేశంలో అధికార పక్షం విపక్షంగా రాజకీయ పార్టీలు చీలిపోయాయని కాని కేసిఆర్, జగన్ బీజేపీకి లొంగిపోయారని నారాయణ తెలిపారు. కూతురు లిక్కర్ కేసుకోసం కేసీఆర్ లొంగిపోతే, బాబాయి హత్యకేసులు, తమ్ముడిఅరెస్టు విషయంలో జగన్ లొంగిపోయారన్నారు. కేసీఆర్ బీజేపిని గద్దెక్కించేందుకు ఎం.ఐ.ఎంతో కలిసి ప్రయత్నిస్తున్నారని నారాయణ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తీరు చూస్తుంటే సిఐడి డెకాయిట్స్‌లావ్యవహరించిందని నారాయణ తెలిపారు. కేసులుంటే విచారణ చేయవచ్చుకాని శనివారం తెల్లవారుజామునుంచి సి.ఐ.డి వెల్లడించిన తీరు చట్టానికి లోబడి లేదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, ఒక సమయంలో జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన చంద్రబాబును అరెస్టుచేసే పద్ధతి ఇదికాదన్నారు. బాబు సైతం బీజేపి పట్ల మెతక వైకరి అవలంబిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమీత్‌షాకు తెలియకుండా చంద్రబాబు నాయుడు అరెస్టు జరగదన్నారు. సనాతన ధర్మం మార్పుకు వ్యతిరేకమని నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి జాతీయ స్థాయిలో ఒకే కూటమిలోవున్న కాంగ్రెస్ వామపక్షాలు కలిసి పోటీచేయాలని సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చాయన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె.జానిమియా, కొండపర్తిగోవిందరావు, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో జనసేవాదళ్

- జాతీయస్థాయి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన
- సి.పి.ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం బ్యూరో) : ప్రజాస్వామ్య పరిరక్షణ మతోన్మాధ శక్తుల నిలురింతలో జనసేవాదళ్ కార్యకర్తలు ముందు వరుసలు నిలువాలని సి.పి.ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పిలుపునిచ్చారు. సామాన్యుల ఆస్తుల పరిరక్షణ, భూపోరాటాలు మతోన్మాధ శక్తులను ఎదుర్కొనేందుకు చంద్రరాజేశ్వరరావు జనసేవాదళ్‌ను ఏర్పాటు చేశారని నాలుగు దశ్దాకాలంలో దేశవ్యాపిత జనసేవాదల్ చారిత్రిక కార్యక్రమాలను నిర్వహించిందని ఆయన తెలిపారు. ఆదివారంలో ఖమ్మం నగరంలో జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభసూచికంగా నారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలతో కలిసి పేరెడ్ నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడు దేశంలో జనసేవాదళ్ కార్యక్రమాలను మిరంతగా విస్తరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్.ఎస్.ఎస్. దాని అనుబంధ సంస్థలు ప్రజల మధ్య మత చిచ్చును రేపుతున్నాయని దానిని ఎదుర్కొనే సత్తా కమ్యూనిస్టుపార్టీ, జనసేవాదళ్ కార్యకర్తలకే ఉన్నదన్నారు. కులం, మతం ప్రాతిపదికన బీజేపీ వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టాలని మతశక్తులను నిలువరించాలంటే అంకితభావంతో పాటు క్రమశిక్షణ అవసరమని నారాయణ అన్నారు. భూపోరాటాలలో ప్రజలకు అండగా నిలవాలని, ప్రజా ఆందోళనలో,ఉద్యమాలకు దండుగా నిలువాలని, ఆపదలో ఆదుకోవాలని అదే జనసేవాదళ్ ముఖ్య ఉద్దేశమని నారాయణ స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా 2024 లో ఢిల్లీలో 1లక్ష మంది కవాత్ చేసే లక్ష్యంగా ఖమ్మంలో శిక్షణ ప్రారంభమైందన్నారు. జాతీయ స్థాయి శిక్షణ ముగిసిన తరువాత, రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలలో శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయని నారాయణ తెలిపారు. 10 రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమానికి ఆతిథ్యమించిన ఖమ్మం జిల్లా సమితిని నారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లాకార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేస్, కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె.జానిమియా, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, మహ్మద్ సలాం, సి.హెచ్.సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, మేక లక్ష్మీనివాసరావు,ఎ.ఐ.ఎస్.ఎఫ్, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు తాటి నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మినారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బోడా వీరన్న, జిల్లా సమితిసభ్యులు పుచ్చకాయల సుధాకర్, శాఖమూరి శ్రీనివాస్, వై.సాంబశివరెడ్డి, ఎస్.కె.సైదా, బి.నర్సింహా, బి.శ్రావణ్, దాసరి రాము తదితరులు పాల్గొన్నారు

తాగునీరు వాగు పాలు

- వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన నీరు అందించాలని దృఢ సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ త్రాగునీరు ప్రజలకు అందకుండ వాగు పాలవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మర్కోడు గ్రామ శివారులో మిషన్ భగీరథ పైపు పగిలి గత పది రోజులుగా నీరు వృధాగా వాగులోకి పోతున్న పట్టించుకునే నాథుడే లేకపోయారని, వర్షాకాలంలో ప్రజలు తాగడానికి స్వచ్ఛమైన నీరు లేక వర్షపు నీరు తాగి విషజ్వరాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ లీకేజీలను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ ఆంగ్ల పుస్తకావిష్కరణ

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : ఖమ్మానికి చెందిన నిశాంత్ ఇంజం రచించిన ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ ఆంగ్ల పుస్తకానిన ఆదివారం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం అమెరికాలో పబ్లిష్ కాబడి ఎన్నో ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా ప్రముఖ ఆంగ్ల రచయిత ఏవి రమణమూర్తి మాట్లాడుతూ 11 కథలతో ప్రచురితమైన ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్ పుస్తకం అద్భుతంగా ఉందన్నారు. తొలి ప్రయత్నంలోనే అమెరికా పబ్లిషర్‌ని ఆకట్టుకోవడం గొప్ప విషయమన్నారు. తెలుగు వాడిగా అమెరికాలో ఉద్యోగరీత్యా ఉన్నప్పటికీ ఆంగ్లంలో కథల సంపుటిని రచించి తెలుగు రాష్ట్రాలకు గర్వంగా నిలిచారని పేర్కొంటూ నిశాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి సీతారాం సమన్వయకర్తగా వ్యవహరించగా ఐవి రమణారావు, ప్రముఖ కవి, విమర్శకులు ప్రసేన్, పుస్తక రచయిత నిశాంత్ ఇంజం, భీమేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

- ఆలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

దమ్మపేట, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో పామాయిల్ రైతుల విశ్రాంతిభవనాన్ని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని పామాయిల్ రైతులకు 15 లక్షలవ్యయం కూడిన భవనాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. పామాయిల్ గెలల తీసుకొని వచ్చిన రైతులకు ఆలస్యమైనా ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ భవనాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అనంతరం దమ్మపేట గ్రామంలోని శివాలయం లో ప్రత్యేక పూజల కోసం ఓ అజ్ఞాత భక్తుడు సుమారు 30 లక్ష ల సహాయంతో ఏర్పాటు చేసిన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ ద్వారా మల్లికార్జునరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, దారా యుగంధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటికి మువ్వా కృతజ్ఞతలు

ఖమ్మం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీలో తనను సభ్యునిగా నియమించడంలో సహకరించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డికి మువ్వా విజయబాబు కృతజ్ఞతలు తెలిపారు. పొంగులేటిని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తనపై నమ్మకముంచి ఇచ్చిన ఈ పదవికి చిత్తశుద్ధితో పనిచేసి న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా మువ్వా విజయబాబు పేర్కొన్నారు.

చలమ అటవీ రేంజిలో కొరవడిన నిఘా

- గుర్తుతెలియని వ్యక్తులు అడవిలో సంచారం
- మూటల్లో గుర్తుతెలియని పదార్థాల తరలింపు
- సంచారం ఉన్నచోట నెమలి ఈకల గుర్తింపు
- వన్య ప్రాణుల మాంసము తరలిస్తున్నట్టు అనుమానం
- పట్టణాలలో ఫారెస్ట్ అధికారుల నివాసం
- కలప, వెదురు, బొగ్గు, వన్య ప్రాణుల మాంసము గుట్టు చప్పుడు కాకుండా తరలింపు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా కిందిస్థాయి సిబ్బంది విధులు

రుద్రవరం, సెప్టెంబర్ 10, మనం న్యూస్:నంద్యాల జిల్లా చలమ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పెద్ద కంబలూరు, కోటకొండ, శ్రీరంగాపురం, తదితర గ్రామాల సమీపంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతం నుంచి కలప వెదురు బొగ్గ వన్యప్రాణుల మాంసము తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చలమ అటవీరేంజ్ పరిధిలోని నల్లమల్ల అడవుల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తూ విలువైన కలప తో పాటు ఇతర అటవీ ఉత్పత్తులను గుట్టుచప్పుడు కాకుండా పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫారెస్ట్ అధికారుల నిఘా కొరబడడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇస్తానుసారంగా అడవుల్లోకి ప్రవేశించి నేరాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు సంచరించినచోట నెమలి ఈకలు పడి ఉండటాన్ని చూస్తే వారు నెమళ్లను వేటాడి చంపి వాటి మాంసాన్ని మూటల్లో కట్టుకొని సైకిళ్లపై తరలిస్తున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అటవీ ప్రాంతంలో కొన్నిచోట్ల కట్టెలు పేర్చి మంటలు వేస్తూ ఉండడంతో కలప ను బొగ్గులుగా తయారు చేస్తున్నారా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫారెస్ట్ సిబ్బంది తమకు కేటాయించిన ఏరియాలలో విధులు నిర్వహించకపోవడంతో అడవిలోకి గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టానుసారంగా ప్రవేశించి అడవుల్లో దొరికే కలప ఇతర అటవీ ఉత్పత్తులను తీసుకు వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అడవుల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ జంతువులను వేటాడి వాటి మాంసాన్ని పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న కొన్ని ముఠాలు అడవిలో తిరుగుతున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫారెస్ట్ ఉన్నతాధికారులు నల్లమల అడవుల్లో ఉన్న విలువైన కలప సంపద వన్య ప్రాణులు అంతరించిపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లమల అడవి సమీపాన ఉన్న ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భక్తులకు తప్పిన ప్రమాదం

మహానంది, సెప్టెంబర్ 10,మనంన్యూస్. మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తులకు ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున స్వామి వార్ల దర్శనార్థం భక్తులు లోపలికి వెళ్లారు. ధ్వజస్తంభం ఎదురుగా ఉన్న ద్వారం వద్ద పాము బల్లిని పట్టుకుని అక్కడే ఉంది. గుంపులుగా వస్తున్న భక్తులు గమనించకుండా దాటుకుంటూ కొందరు వెళ్లారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న నారాయణ పామును గమనించి భక్తులను అటువైపు రాకుండా చర్యలు తీసుకున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ఉద్యోగి విష్ణు వర్ధన్ రెడ్డి అక్కడికి చేరుకుని ఎటువంటి ఇబ్బంది లేకుండా పామును బయటికి వెళ్లేలా చేసాడు. దీనితో భక్తులు యధావిధిగా ప్రధాన గోపురం మార్గం నుండి దర్శనానికి వెళ్లారు.

కార్యకర్తకు ఆర్థిక సహాయం

మంత్రాలయం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మండల కేంద్రమైన మంత్రాలయంలోని టిడిపి కార్యకర్త పౌలు కు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కారెడ్డి, మండల అధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామితో కలిసి ఆదివారం రూ. 30000 ఆర్థిక సాయం అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన పౌలుకు ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ మీ కుటుంబాన్ని అంటగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హండే హనుమంతు ఎంపీటీసీ బోయ వెంకటేష్, నియోజకవర్గ బీసీ జనరల్ సెక్రెటరీ వట్టప్ప నరసింహ, టిడిపి నాయకులు శివ, ఏబు పాల్గొన్నారు.

మంచినీటినీ తాగండి ఆరోగ్యాన్ని పొందండి

కర్నూలు, సెప్టెంబర్ 10, మనం న్యూస్: మంచినీరు తాగండి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండిని ఈనజిక్, ఇండియా, కంగన్ వాటర్ కంపెనీ ప్రతినిధి మాల్యాద్రి వ్యాఖ్యానించారు.ఆదివారం నగరంలోని స్థానిక కిడ్స్ వరల్డ్ హాలులో మంచినీటి పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరించారు.అనారోగ్యానికి మందులు వాడి నయం చేసుకునేది ఒకటైతే, కలుషిత నీరు తాగి పూర్తిగా దీర్ఘకాలిక రోగాల గురికావడం మరొకటి అన్నారు.త్రాగునీటిలో అల్కలైన్, పీహెచ్ ఇవ్వాల్సిన పెంచే నీటిని వాడితే వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని పదిలం పరుచుకోవచ్చని ఆయన అన్నారు. తమ కంజన్ కంపెనీ నుంచి సరఫరా చేస్తున్న మిషన్ల నుంచి వీటిని తాగటం ద్వారా వ్యాధులు రాకుండా ఉండే అవకాశం మెం అన్నారు దీన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపునిచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంజన్ కర్నూల్ ప్రతినిధి శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

మహానంది, సెప్టెంబర్ 10, మనంన్యూస్: మహానంది మండల పరిధిలోని బొల్లవరం మెట్ట వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఇంటిలిజెన్సీ ఎస్ ఐ హనుమంత్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఏపి 4వై 8676 నెంబర్ గల ఐసర్ వాహనంలో దాదాపు 150 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ట్లు తెలిపారు.విజిలెన్స్ తహసీల్దార్ వెంకట నారాయణ, స్థానిక మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరెడ్డి, విఆర్ఓ చలమయ్యలతో పంచనామా చేసి నంధ్యాల లోని ప్రభుత్వ గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రుద్రవరం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు

రుద్రవరం, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఈనెల 12వ తేదీ మంగళవారం రుద్రవరం మండల స్థాయి పాఠశాలల అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కె,కోటయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రవరం ప్రధానోపాధ్యాయులు జె.వి సుబ్బారాయుడు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ త్రోబాల్ బాల్ బ్యాడ్మింటన్ షటిల్ బ్యాడ్మింటన్ యోగ అథ్లెటిక్స్ టెన్నికాయిట్ మొదలగు 9 క్రీడాంశాలలో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించబడతాయి అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఏ క్రీడలో ఏ ఏజ్ గ్రూప్ లో పాల్గొంటారు అనే వివరాలతో ఎంట్రీ ఫామ్ తప్పనిసరిగా తీసుకొని రావలెను ప్రభుత్వ ప్రైవేటు అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ సెలక్షన్లో పాల్గొనానికి అర్హులు మిడ్ డే మీల్స్ ఫార్మ్స్ తప్పనిసరిగా తీసుకొని రావలెను మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు :9490192007,9052232733.

జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 10. మనం న్యూస్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (11-09-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి సెప్టెంబర్ 11 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

టైక్వాండో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

- డాక్టర్ బి .శంకర్ శర్మ

కర్నూలు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ఆదివారము పెద్ద మార్కెట్ కేఎంసి పార్క్ సమీపంలో లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం హాల్లో టైక్వాండో చిన్నారులకు దుస్తులు పంపిణీ ఈ కార్యక్రమానికి డాక్టర్ బి .శంకర్ శర్మ టైక్వాండో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే రోజు సాధన చేసి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో సాధించిన క్రీడాకారులకు చదువుతోపాటు ప్రతి ఒక్కరూ క్రీడలో సాధన చేయాలని తెలియజేశారు ఆత్మ రక్షణ క్రీడా టైక్వాండో రోజు సమయం కేటాయించి శిక్షణ పొందాలని ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు. వీరేష్. కే రోహిత్. అజయ్. ఎ. రోహిత్. టీ. తిలక్ అఖిల్ టి. కృష్ణ సాయి నందిని శ్రీలలిత అశ్వి ని.ఉదయ్ కుమార్ మధుసూదన్ లక్కీ బండారి మల్లేష్ విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామమందిర నిర్మాణానికి భూమిపూజ

తొట్టంబేడు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : మండలంలోని కురవకనేరి గ్రామంలో శ్రీ రామ మందిరం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. భూమిపూజ కార్యక్రమానికి బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి, వైసీపీ మండల నాయకులు ఉన్నం వాసుదేవ నాయుడు, మయూర్, గ్రామ సర్పంచి వెంకటేటశ్వర్లు నాయుడులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో టిటిడి ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పోతుల రాజకుమార్, ఆనందరెడ్డి, గ్రామస్తులు జీవీ కృష్ణయ్య రాజేంద్ర నాథ్, సురేష్ కుమార్ ఆనంద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా స్థాయి అండర్ 16 ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10. మనం న్యూస్: నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్పీజీ మైదానంలో 16 సంవత్సరాల లోపు నంద్యాల జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు కె. ఈ. వినయసాగర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, ఫుట్ బాల్ జిల్లా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జి రవికష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు వినయ సాగర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే 16 సంవత్సరాల లోపు బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని,16 మందితో కూడిన జట్లు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన జట్లు అనంతపురంలో జరిగే 16 సంవత్సరాలలోపు రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు.డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ ఫుట్ బాల్ అని అన్నారు. ప్రాథమిక పాఠశాల దశలోనే మంచి నైపుణ్యం కల క్రీడాకారులను ఎంపిక చేస్తే భవిష్యత్తులో మన దేశంలో ఫుట్ బాల్ క్రీడ అభివద్ధి చెందుతుందని అన్నారు. నంద్యాలలో ఒకప్పుడు ఫుట్ బాల్ క్రీడకు ఎంతో ఆదరణ ఉండేదని, తిరిగి ఈ క్రీడకు అటువంటి ఆదరణ తీసుకురావడానికి కొత్తగా ఏర్పడిన నంద్యాల జిల్లా ఫుట్ బాల్ సంఘం కషి చేయాలని కోరారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు జెడ్.ఎస్.పి. దివాకర్, హరివరం జెడ్ పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి,నంద్యాలజిల్లా ఫుట్ బాల్ సంఘం కార్యదర్శి అనిల్ బాబు, కోశాధికారి జగదీష్ ,ఉపాధ్యక్షులు రాజు, సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 ఫుట్ బాల్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జిల్లా జట్టు ఎంపిక కోసం జరిగిన పోటీలలో భాగంగా ఎస్ పి జి పాఠశాల నెరవాడ కేశవరెడ్డి పాఠశాల మధ్య జరిగిన ప్రారంభ మ్యాచ్‌కు ముందు అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా దీక్షలు

ఆదోని, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : ఆదోనిలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే మినక్షినాయుడు అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా, ఆదోనిలోన ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం శ్రేణులు నిరాహారదీక్షలు ప్రారంభించారు.దీక్ష శిబిరంలో కూర్చున్న సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు టీడీపీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే మీనక్షి నాయుడు పూలమాలవేసి అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని తెలిపారు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిపై ఈ విధంగా అక్రమ కేసులు పెట్టి సైకో ఆనందం పొందడం అది జగన్కే చెందిందని తెలిపారు, రాష్ట్రంలోని పోలీసు వ్యవస్థ కూడా జగన్ రెడ్డి సైకో నిజాన్ని సాటిస్పై చేయడంలో నిమగ్నం అయ్యిందని పేర్కొన్నారు, జగన్మోహన్ రెడ్డి తను అధికారం చేపట్టినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు గారిని తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఏ విధంగా ఇబ్బంది పెట్టాలో దానిపైనే దష్టి పెట్టడం జరిగింది, అంతేకానీ పాలన మీద కానీ అభివద్ధి మీద కానీ పెట్టడంలో విఫలమయ్యారు చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేయడం చాలా దారుణమని, జగన్ రెడ్డి తన సమాధి కోసం తానే రాళ్లు మోయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకో ఆర్నెల్లలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఎవ్వడిని వదిలిపెట్టే ఉండదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

రాష్ట్రమే ఒక పెద్ద జైలు

- కన్వీనర్ బెల్లంకొండ మురళి
- ప్రభుత్వ అడ్డంకులే బాబు విజయానికి సోపానాలు
- మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ

చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 10, మనం న్యూస్ : ప్రజలుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ఒక పెద్ద జైలుగా కొనసాగుతున్నదని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు . శనివారం నంద్యాల సంఘటనలో నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన వైఖరితో ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ నాయకుల నిరసనల జ్వాలలు ఉగ్రరూపం దాల్చాయి. శనివారం,ఆదివారాలలో కూడా పార్టీ ప్రముఖ నాయకులను పోలీసులు గృహనిర్బంధ అరెస్టులు కొనసాగించారు. దీంతో పోలీసుల వైఖరి పై నిస్సహాయ స్థితిలో అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా గృహనిర్బంధంలో హౌస్ అరెస్ట్ అయిన తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన నారా చంద్రబాబు నాయుడు తన పాలనలలో మచ్చలేని నాయకుడిగా ప్రజలకు సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో పాలన చేసిన నారా చంద్రబాబు నాయుడు అధికారులలో జవాబుదారితనంను పెంచి చట్టాలను గౌరవించి ప్రజాస్వామ్య విలువలను కాపాడే వారన్నారు. కానీ నేడు ఆ పరిస్థితులు లేకుండా ఉండడంతో ప్రజలు భయాందోళనలతో పాటు అభద్రత తో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపెడుతున్న అడ్డంకులే రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు విజయానికి సోపానాలుగా మారుతాయని ఆమె తన ధీమాను వ్యక్తం చేశారు. అప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె ఘాటుగా హెచ్చరించారు. కార్యకర్తల్లారా అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆమె కార్యకర్తల కు భరోసానిచ్చారు. ఈ సారి చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా పులివర్తి నాని గెలుపును అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. పులివర్తి సుధా రెడ్డి చేస్తున్న నిరాహార దీక్షకు తమ సంఘీభావాన్ని తెలిపారు.

చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్

- నంద్యాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సండే ఎమ్మెల్యేకు సవాల్
- దీక్షలను ప్రారంభించిన మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా, మాజీ విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్ ఎవి

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10, మనం న్యూస్: ప్రజల్లో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అరెస్ట్ చేసినట్లు నంద్యాల టిడిపి ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. నంద్యాల ఖలీల్ టాకీస్ ఆవరణలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలను మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎవి సుబ్బారెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుపై ఆదరణ పెరుగుతుందని, ఆయన సభలకు వస్తున్న జనాన్ని చూసి వైకాపా నాయకులు అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. చంద్రబాబు మహిళలకు ప్రకటించిన పథకాలు మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఉచిత బస్ ప్రయాణం తదితర పథకాలపై మహిళల్లో పెద్ద ఎత్తున ఆదరణ లభించిందని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆయన సభలకు బ్రహ్మరథం పడుతున్నారని, దీంతో కక్షపూరితంగా సీఎం జగన్ తప్పుడు కేసుల్లో అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం జరిగిందని ఆరోపించారు. నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో జనాలు వేలల్లో పాల్గొనగా సండే ఎమ్మెల్యే శిల్పా రవి అవగాహనారాహిత్యంతో మాట్లాడుతున్నారని, నంద్యాల అభివద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. నంద్యాలలో టిడిపి చేసిన అభివృద్ధి పనులకే వాళ్ళు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, కొత్త పనులు ఏ మయినా చేశారా అని ప్రశ్నించారు. బాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, రాష్ట్రం అభివద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినంత మాత్రాన టిడిపి కార్యకర్తలు, నాయకులు భయపడతారని అనుకుంటే అది వారి భ్రమేనని, రెట్టంపు ఉత్సాహంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పని చేస్తారన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలను భూమా బ్రహ్మానంద రెడ్డి, ఫరూక్, ఏవిలు పూలమాలలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలో పాల్గొన్న వారు పార్లమెంట్ కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,పట్టణ అధ్యక్షుడు ఖాలీల్, కౌన్సిలర్ జైనబీ,శ్రీదేవి,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జి లు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన దీక్ష

కర్నూలు, సెప్టెంబర్ 10. మనం న్యూస్ : కర్నూలు నగరంలోని దర్నా చౌక్ (శ్రీ క్రిష్ణ దేవరాయ సర్కిల్, గౌరు గోపాల్ ఆసుపత్రి ఎదురుగా) జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, యం.యల్.సి బి.టి.నాయుడు ఇతర నాయకులు నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగింది.కార్యక్రమంలొ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పి.జి.నరసిమ్హులు యాదవ్, పోతురాజు రవి కుమార్ రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు జె.తిరుపాల్ బాబు, నంది మధు, పరమేశ్, సంజీవ లక్ష్మి, దాశెట్టి శ్రీనివాసులు, గోపినాథ్ యాదవ్, సోమిశెట్టి నవీన్, ఎల్లప్ప, సుభాష్ చంద్ర బోస్, కార్పోరేటర్లు జక్రియా అక్సారి, రమణమ్మ, పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్షులు యస్.అబ్బాస్, కె.ఇ.జగదీశ్, ముంతాజ్, జేంస్, పి.హనుమంతరావు చౌదరి, వై.నరసిమ్హులు, సత్రం రామక్రిష్ణుడు, సుకన్య, లక్ష్మి దేవి, చంద్రకాంత్, గున్నా మార్క్, మొతిలాల్, మాధవస్వామి, రమణ, సుందర్ రాజ్, అఖిల్, వినోద్, బేస్త శ్రీనివాసులు, ప్రభాకర్, దశరథ నాయుడు, గణేశ్, కిరణ్, రామాంజనేయులు, ఎల్లా గౌడ్, నాగేశ్వర రావు మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితీ గల నాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వేధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సైకో సీఎం ప్రతిపక్ష నాయకులను వేధించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. ఈ నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతిపక్ష నాయకులను ఎంతోమందిని అరెస్టు చేసి వేధించారని, చివరకు తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కూడా వేధించి ఆనందించేందుకే సిఐడిచే అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. అక్రమ ఆస్తుల కేసుల్లో జైలుకు వెళ్లి బెయిల్‌పై ఉన్న వ్యక్తులు కూడా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మచ్చలేని తమ నాయకుడి పై రాజకీయ కక్ష సాధింపు ధోరణితో అరెస్టు చేసి వేధించడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన కేసులో అక్రమంగా అరెస్టు అయిన తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటకు వస్తారని వారు దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అభివద్ధి అన్న మాటే లేదని, ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగుతుందని అన్నారు .టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుపై కేసు ఎత్తివేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

అక్రమ అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలు

- టిడిపి నాయకుల దీక్షకు సంఘీభావం తెలిపిన కేఈ ప్రభాకర్, కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

పత్తికొండ, సెప్టెంబర్ 10, మనం న్యూస్: మా జీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డు కడిగిన ముత్యములా బయటికి వస్తాడ ని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ప్రభాకర్ పత్తి కొండ నియోజకవర్గం ఇన్చార్జి కేఈ శ్యామ్ కుమార్ లు ఆశాభావం వ్యక్తం చేశారు మా జీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోనే నాలుగు స్తంభాలా కూడలి నందు టిడిపి నాయకు లుకార్యకర్తలు ఆయనకు మద్దతుగా ఆది వారం శాంతియుతంగా సామూహిక నిరా హార దీక్షలుకే ఈ శ్యామ్ బాబు ఆధ్వర్యం లో చేపట్టారు.ఆనంతరం ఎపి మాజీ మంత్రి

కే ఈ ప్రభాకర్,కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్యామ్ బాబు లు మాట్లాడుతూ తమ నా యకుడు చంద్రబాబు నాయుడును అక్ర మంగా అరెస్టు చేయడం హేమమైనా చర్య అన్నారు.అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు కార్యకర్తలు శాంతియుతంగా సామూహిక నిరాహార దీక్షలు చేపట్టడం జరి గిందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక రాజకీయ కక్షతో అన్యాయంగా అక్రమ అరె స్టు చేయించడం సమంజసం కాదన్నారు చంద్రబాబు నాయుడు చేపట్టిన సభలు స మావేశాలు, తమ యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో స్వచ్ఛందంగా తరలివస్తున్న ప్రజలను చూసి ఓర్వ లేక జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న రాజకీయ డ్రామా అని వారన్నారు చంద్రబాబు నాయు డుని అక్రమ అరెస్టులకు భయపడడని ఆ యన బెయిల్ పై బయటికి రావడం ఖాయమని వారు అన్నారు రానున్న రోజుల్లో వై సీపీ ప్రభుత్వానికి సీఎం జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులకు ప్రజలే తగిన గుణపా ఠం చెప్తారని ఎద్దేవా చేశారు.అలాగే సిపిఐ. సిపిఎం వివిధ ప్రజాసంఘాల నాయకులు కేఈ.శ్యామ్ కుమార్ చేస్తున్న దీక్షకు మద్ద తు తెలిపారు.ఈ కార్యక్ర మం లో టిడిపి జిల్లా నాయకులు సాంబశివారెడ్డి,ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ముత్యాల తిరుపాలు.బి సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు రామానాయుడు. మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, బత్తిన లోకనాథ్.రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకు లు సోమ్లా నాయక్.మనోహర్ చౌదరి సురే ష్.తిమ్మయ్య చౌదరి. చక్రాల రాజు. కడవ ల సుధాకర్,తిరుపాల్ నాయుడు,ధనుంజ య గౌడ్, బిటి గోవిందు,మహిళలు నాయ కురాలు ఈరమ్మ. టిడిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) :జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణం నందు రజకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి రజక సంఘాల సీనియర్ నాయకులు బస్తిపాటి మౌలాలి మండల రజక సంఘం అధ్యక్షులు సి రామాంజనేయులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎర్రన్న బన్నూర్ రవి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రజకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి పుష్పాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట పటిమను జాతి ఉన్నత్యము కొరకు ఆత్మ గౌరవం మనుగడ కొరకు పోరాటాలు పురుషులతోపాటు సమానంగా స్త్రీలు కూడా చేయగలరని నిరూపించిన ధీరురాలు భూస్వాముల గుండెల్లో గుబులు రేకెత్తించిన దిశాలి 1940 నుండి 50 సంవత్సరాల మధ్య కాలంలో నల్గొండ జిల్లాలో పోరాటాలు కొనసాగినాయని తెలిపారు ఐలమ్మ 1985 సెప్టెంబర్ నెల పదవ తేదీన పరమప దించినారు ఈమె జీవిత కాలంలో తన కుటుంబ సభ్యులతో పాటు ఆమె ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు జైలుకు వెళ్లారు రాజాకారులతోను దొరలతోనూ పోరాడి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా మిగిలారు పండించిన పంటలు పండించిన వారికి చెందాలని పోరా డిన వీరవనిత ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కష్ణాపురంలో ఓ రుగంటి సాయిలు మల్లమ్మ దంపతులకు పదిమంది సంతానంలో నాలుగో సంతానంగా ఐలమ్మ జన్మించారు నల్గొండ జిల్లా పాలకుర్తి గ్రామం చిట్యాల నరసయ్యతో 14 సంవత్సరాల వయసులోనే వివాహం చేసుకున్నారు ఈమెకు ఐదుగురు కుమారులు ఒక కూతురు ఉన్నారు కార్యక్రమంలో మండలంలోని రజకులంతా పాల్గొనడం జరిగింది.

గ్రావెల్ వేసి రోడ్డును చదును చేయించిన వైసీపీ నాయకులు

హొళగుంద,సెప్టెంబర్ 10, హమనం న్యూస్: హొళగుంద – ఆలూరు వయా ఎల్లార్తి రోడ్డు హొళగుంద మండల కేంద్రం నుండి చిన్నహ్యాట గ్రామం వరకు రోడ్డుపై అక్కడక్కడ గుంతలు పడడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి దర్గాలకు కర్ణాటక తమిళనాడు తెలంగాణ నుండి వేలాదిమంది దర్గాకు పోవుటకు ఇదే రోడ్డుపై ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యను ప్రజలు ఎంపీపీ తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీఉల్లా మరియు నాయకుల దష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో ఆదివారం నాడు పనులు ప్రారంభించి రోడ్డుపై ఉన్న గుంతలను గ్రావెలు వేసి, చదును చేశారు.అనంతరం ఎంపీపీ తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ... ప్రయాణికుల ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాలతో, ఎంపిపి గ్రాంటు నిధులతో చిన్నహ్యాట గ్రామం నుంచి కొగుంద మండల కేంద్రం వరకు గ్రావెల్ వేసి,చదును చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా, మండల కన్వీనర్ శఫిఉల్ల, వైస్ ఎంపీపీ తనయుడు కెంచప్ప, జిల్లా వైస్ చైర్మన్ బావ శేషప్ప, ఎంపీటీసీ శివన్న. ఎంపీటీసీ షేక్షావలి, మండల కో ఆప్షన్ మెంబర్ సాయిబేష్ పాల్గొన్నారు.

అక్కమ్మ తోట రామకృష్ణ నివాసంలో బీజేపీ జిల్లా నూతన అధ్యక్షులు

- కూనిగిరి నిలకంఠకు సన్మానం చేసిన రామకష్ణ



కొతాళం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్): ఆదివారం రోజున కొతాళం మండల కేంద్రంలోని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ నివాసానికి కర్నూలు జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు కునిగిరి నీలకంఠ రావడం జరిగింది కునిగిరి నీలకంఠకి శాలువా మరియు పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అక్కమ్మ తోట రామకృష్ణ, బిజెపి నాయకులు నాగిరెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

ముగిసిన 48 వ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు

- ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖపట్నం జట్టు, రెండవ స్థానంలో కర్నూలు జట్టు, మూడవ స్థానంలో కృష్ణ జట్టు నిలిచాయి

కర్నూలు, సెప్టెంబర్ 10 మనం న్యూస్ : యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగ అసోసియేషన్ కర్నూలు జిల్లా సంయుక్తా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జరిగిన 48వ రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలు ముగిశాయి. పోటీల ఓవరాల్ ఛాంపియన్ గా విశాఖపట్నం జిల్లా 67 పాయింట్స్‌తో నిలువగా, రెండవ స్థానంలో (రన్నర్ ఆఫ్ ఛాంపియన్‌గా) కర్నూలు జిల్లా జట్టు, మూడో స్థానంలో 52 పాయింట్లు కష్ణా జిల్లా జట్టు నిలిచాయని రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీ కాంత్ రెడ్డి రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, 41 వ వార్డు కార్పొరేటర్ శ్వేతా రెడ్డి,స్పోర్ట్స్ మాజీ డైరెక్టర్ రవీంద్రనాథ్, వెంకటేశ్వర రైస్ మిల్ ఓనర్ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథిలుగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని పోటీల్లో రాణించాలని అన్నారు. స్నేహభావాన్ని అలవర్చుకొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకొని రానున్న పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడుతూ సబ్ జూనియర్స్ జూనియర్ బాల, బాలికలు నవంబర్ 23 నుంచి 26 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో జరగబోయే 48వ జాతీయ స్థాయి యోగాసనా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు.రాష్ట్ర యోగ సంఘం సభ్యులు మురళీకష్ణ,వెంకట్, చంద్రశేఖర్, డాక్టర్ రామారావులు పాల్గొన్నారు.

వై.సీతారామరెడ్డికి, వై.ప్రదీప్ రెడ్డికి సన్మానం చేసిన వైస్ సర్పంచ్ నాగేష్

కొతాళం సెప్టెంబర్ 10(మనం న్యూస్) :ఎక్కడ ప్రజలకు సమస్య వచ్చిన మేమున్నామంటూ ముందుకు నడిపిస్తున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి వారి కుటుంబానికి జిల్లాలోనే ప్రత్యేకత. తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రమైన దేవాలయంలో పాలక మండల సభ్యులుగా ఎంపికైన ''వై సీతారామ రెడ్డికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఇంక ముందు ముందు మంచి పదవులు పొందాలని కొతాళం మండలం నదిచాగి ఉప సర్పంచ్ నాగేష్,డి. మారెప్ప,చాకలి వీరయ్య, చాకలి రాజా,వార్డు మెంబర్ సి. హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి : డీసివో

జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలోని గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కరానికి కషి చేస్తానని డిసిఓ శ్రీదేవి అన్నారు. ఆమె ఆదివారం మండల కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా ఆమె దస్త్రాలను పరిశీలించారు. అనంతరం డిజిటల్ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. పాఠశాల సిబ్బంది స్థానికంగా ఉండటం లేదని, మెనూ పాటించడం లేదని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో తమ పిల్లలకి ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆమె పాఠశాల సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తులు

మంత్రాలయం, సెప్టెంబర్ 10, (మనం న్యూస్) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హేమలేఖ, జస్టిస్ వెంకటేష్ నాయక్, జస్టిస్ రాజేష్ రాయ్ ఆదివారం వచ్చారు. ఏకాదశి కావటంతో మఠం జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి వారికి సాధారణ స్వాగతం పలికారు. ముందుగా వారు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి నిజమూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్ర మంలో ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య, ఎస్సై వేణుగో పాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మ్యాచ్ ఆగిన తర్వాత.. బుమ్రాకు గిఫ్ట్ ఇచ్చిన షహీన్..

భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఆసియా కప్ సూపర్-4 మ్యాచ్ వాయిదా పడింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. వర్షం ఆగినట్లే ఆగి మళ్లీ మొదలవడంతో ఈ మ్యాచ్ను రిజర్వ్ డేలో కొనసాగించాలని అంపైర్లు నిర్ణయించారు. దీంతో రెండు జట్ల ఆటగాళ్లు విశ్రాంతి తీసుకునేందుకు రెడీ అయ్యారు. ఈ సందర్భంగా పాక్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిదీ చేసిన పని నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాచ్ ఆగిపోవడంతో రెండు జట్ల సభ్యులు హోటల్కు తిరిగి వెళ్లిపోయేందుకు రెడీ అయ్యారు. దీంతో బ్యాగులు సర్దుకొని వెళ్తున్న బుమ్రాను అఫ్రిదీ పిలిచాడు. అతనికి ఒక గిఫ్ట్ ఇచ్చాడు. ఆసియా కప్ గ్రూప్ దశలో పాక్తో మ్యాచ్ తర్వాత బుమ్రా తండ్రయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బుమ్రాకు కంగ్రాట్స్ చెప్పిన అఫ్రిదీ.. అతనికి గిఫ్ట్ ఇచ్చి కౌగిలించుకొని వెళ్లాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. అఫ్రిదీ చేసిన పని చాలా బాగుందని, ఆటగాళ్ల మధ్య స్పోర్ట్స్మెన్షిప్ ఇలాగే ఉండాలని అందరూ మెచ్చుకుంటున్నారు. బుమ్రా కూడా ఈ వీడియోలో చాలా సంతోషంగా కనిపించాడు. ఇక ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్న సంగతి తెలిసిందే. దీంతో బరిలో దిగిన టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ (56), శుభ్మన్ గిల్ (58) ఇద్దరూ కూడా అద్భుతంగా ఆడారు. పాక్ పేసర్లపై వీళ్లిద్దరూ ఎదురుదాడి చేయడంతో భారత్కు మంచి ఆరంభం దక్కింది. కానీ వరుస ఓవర్లలో వీళ్లిద్దర్నీ పెవిలియన్ చేర్చిన పాకిస్తాన్.. భారత్పై ఒత్తిడి పెంచింది. ఇలాంటి సమయంలో క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఇద్దరూ నెమ్మదిగా ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. వాళ్లిద్దరూ ఈ పనిలో ఉండగానే వర్షం మొదలైంది. వర్షం పెద్దది అవడంతో అంపైర్లు మ్యాచ్ ఆపేశారు. ఆ తర్వాత కాసేపు భారీ వర్షం పడటంతో మైదానంలో కొన్ని చోట్ల గ్రౌండ్ చిత్తడిగా తయారైంది. దీన్ని ఆరబెట్టేందుకు గ్రౌండ్ స్టాఫ్ చాలా కష్టపడ్డారు. కానీ మళ్లీ భారీ వర్షం మొదలవడంతో ఇక మ్యాచ్ను ఆ రోజుకు ఆపేయాలని అంపైర్లు డిసైడ్ అయ్యారు. రిజర్వ్ డే నాడు మిగతా మ్యాచ్ జరగనుంది. ఆ మరుసటి రోజునే భారత్, శ్రీలంక మ్యాచ్ ఉండటంతో.. రిజర్వ్ డే వల్ల భారత జట్టుకే నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉంది.

ఇదేం బ్యాటింగ్ అయ్యా?..

పాక్తో మ్యాచ్లో భారత ఓపెనర్లు అద్భుతంగా ఆడారు. గ్రూప్ దశలో తమను ఇబ్బంది పెట్టిన బౌలర్లను ఈ మ్యాచ్లో రోహిత్, గిల్ ఒక ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా రోహిత్ అద్భుతంగా ఆడాడు. ఆరంభంలో చాలా నిదానంగా ఆడిన రోహిత్ ఇన్నింగ్స్ చాలా మంది ఫ్యాన్స్కు బోర్ కొట్టించింది. ఒకానొక సమయంలో 26 బంతుల్లో కేవలం 10 పరుగులే చేశాడీ స్టార్ ఓపెనర్. అదే సమయంలో గిల్ మాత్రం 13 బంతుల్లోనే 25 పరుగులు చేశాడు. దీంతో గిల్ ఆడినంత వేగంగా కూడా రోహిత్ ఆడటం లేదని, పాక్ పేసర్లను సరిగా ఎదుర్కోలేక పోతున్నాడని కొందరు అనుకున్నారు. గిల్ హాఫ్ సెంచరీ అయ్యే వరకు కూడా రోహిత్ చాలా నెమ్మదిగానే ఆడాడు. దీంతో అతని అభిమానులు కూడా ఇదేంట్రా రోహిత్ ఇలా ఆడుతున్నాడు? అనుకున్నారు. ఇక గిల్ హాఫ్ సెంచరీ అవ్వగానే రోహిత్ గేర్ మార్చాడు. ముఖ్యంగా పాకిస్తాన్ వైస్ కెప్టెన్ షాదాబ్ ఖాన్ బౌలింగ్లో ఏకంగా మూడు సిక్సర్లు, రెండు ఫోర్లతో చుక్కలు చూపించాడు. తను ఆడిన మొదటి 26 బంతుల్లో పది పరుగులే చేసిన రోహిత్.. ఆ తర్వాత ఆడిన 22 బంతుల్లో 46 పరుగులు పిండుకున్నాడు. ఇలా రోహిత్ ఎదురుదాడి చేయడంతో పాక్ బౌలర్లకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. అదే జోరులో మరో భారీ షాట్ ఆడబోయిన రోహిత్.. 49 బంతుల్లో 56 పరుగుల వద్ద పెవిలియన్ చేరాడు. ఇలా రోహిత్ గేరు మార్చడం చూసిన ఫ్యాన్స్ అతనికి దాసోహం అంటున్నారు. గేర్లు మార్చడంలో లంబోర్గినీ కారు కన్నా రోహిత్ ఫాస్ట్ అంటూ జోకులేస్తున్నారు. టెస్టు ఇన్నింగ్స్ నుంచి సడెన్గా టీ20 ఇన్నింగ్స్ ఆడేస్తున్నాడంటున్నారు. పాక్ వైస్ కెప్టెన్కు చుక్కలు చూపించాడని మెచ్చుకుంటున్నారు.

భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్ రద్దు..

నేడు యథావిధిగా 50 ఓవర్ల ఆట

ఆసియా కప్లో భారత్, పాకిస్థాన్ సూపర్ 4 మ్యాచ్ కోసం ఎదురు చూసిన అభిమానులకు వరుణుడు షాకిచ్చాడు. వాన ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్ను రద్దు చేశారు. అయితే.. నేడు రిజర్వ్ ఉండడంతో 50 ఓవర్ల ఆటకు అవకాశం ఉంది. భారత జట్టు 24.1వ ఓవర్తో యథావిధిగా ఇన్నింగ్స్ కొనసాగించనుంది. వర్షం తగ్గడంతో 8:30 నిమిషాలకు అంపైర్లు పిచ్ను పరిశీలించడానికి వెళ్లారు. అప్పటికే గ్రౌండ్ సిబ్బంది ఫ్యాన్లతో పిచ్, ఔట్ ఫీల్డును ఆరబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ, ఆలోపే మళ్లీ చినుకులు మొదలయ్యాయి. దాంతో, అంపైర్లు ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి మ్యాచ్ రద్దు చేశారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఇదే స్టేడియంలో 50 ఓవర్ల ఆట కొనసాగనుంది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో భారత ఇన్నింగ్స్ ధాటిగా సాగుతున్న సమయంలో మ్యాచ్కు వరుణుడు అంతరాయం కలిగించాడు. 24.1వ ఓవర్ సమయంలో వాన మొదలైంది. అప్పటికీ భారత్ 147/2 తో పటిష్ట స్థితిలో ఉంది. విరాట్ కోహ్లీ(8), కేఎల్ రాహుల్(17) ఆడుతున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ(56 : 49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సు), శుభ్మన్ గిల్(58 : 52 బంతుల్లో 10 ఫోర్లు) శుభా రంభం ఇచ్చారు. పాక్ పేస్ త్రయాన్ని ఉతికారేస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. వీళ్ల ధాటికి భారత్ 15 ఓవర్లలోనే 115 రన్స్ కొట్టింది. అయితే.. షాదాబ్ ఖాన్ ఓవర్లో భారీ షాట్ ఆడిన రోహిత్ ఔటయ్యాడు. ఆ తర్వాత షాహీన్ ఆఫ్రిదీ ఓవర్లో అఘా సల్మాన్ చేతికి క్యాచ్ ఇచ్చి గిల్ వెనుదిరిగాడు. దాంతో, 124 పరుగుల వద్ద ఇండియా రెండో వికెట్ కోల్పోయింది. అనంతరం కోహ్లీ, రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు.

కాబోయే భర్తకి అలాంటి క్వాలిటీస్ ఉండాలట!

తెలుగులో ఎప్పుడు ఏ సినిమా హిట్ అవుతుందనేది చెప్పలేం. అలా కొన్నాళ్ల ముందు ఎలాంటి అంచనాలేకుండా థియేటర్లలోకి వచ్చి, బీభత్సం సృష్టించిన మూవీ అంటే గుర్తొచ్చేది 'బేబి'నే. ప్రస్తుతం ట్రెండ్ కి తగ్గట్లు తీసిన ఈ ట్రాయాంగిల్ లవ్స్టోరీ.. యువతకి పిచ్చి పిచ్చిగా నచ్చేసింది. హీరోయిన్ వైష్ణవి చైతన్య ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన పెళ్లిపై కామెంట్స్ చేసింది. యూట్యూబర్గా కెరీర్ ప్రారంభించి పలు షార్ట్ ఫిల్మ్స్, ఆల్బమ్ సాంగ్స్తో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య.. 'బేబి' సినిమాతో హీరోయిన్ అయిపోయింది. ఈమె నటనకిగానూ అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులు చేసే బిజీలో ఉన్న ఈమె.. తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో పాల్గొంది. తన కెరీర్, సినిమా కష్టాలు అన్ని చెప్పింది. అయితే కాబోయే భర్తకి ఉండాల్సిన క్వాలిటీస్ గురించి చెప్పడం ఆసక్తికరంగా అనిపించింది. 'నాకు కాబోయే భర్త గురించి పెద్దగా అంచనాలు అయితే పెట్టుకోవడం లేదు. ఆస్తిపాస్తులు ఏం లేకపోయినా, అందంగా లేకపోయినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. మంచి మనసు ఉంటే చాలు' అని వైష్ణవి చైతన్య చెప్పుకొచ్చింది. అయితే ఈ కాలంలో ఇలాంటి క్వాలిటీ ఉన్న అబ్బాయిలంటే చాలా వెతకాల్సి ఉంటుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

మనం సినిమా
manamcinema

మెగా 157పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ను షేర్ చేసిన వశిష్ఠ

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా, బింబిసార ఫేమ్ దర్శకుడు వశిష్ఠ మల్లిడి, లెజెండరీ నటుడితో కూడిన కొత్త చిత్రానికి సంబంధించి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. ఇంకా టైటిల్ పెట్టని ఈ సినిమా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. మెగా 157 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు దర్శకుడు వశిష్ఠ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ అప్డేట్తో పాటు, అతను చిరంజీవి మరియు మెగా 157 టీమ్తో కలిసి ఉన్న చిత్రాన్ని షేర్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, సోషియో ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందించనున్నారు. ఈ ప్రాజెక్ట్కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

మహానటి బాలీవుడ్ ఎంట్రీ..

ఇంట గెలిచి రచ్చ గెలవడం స్టార్ హీరోయిన్లకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. మన భాషలో హిట్ అందుకున్నాక పరభాషలో కూడా హిట్ అందుకోవడానికి రెడీ అవుతున్నారు. ఒక భాషలో స్టార్ హీరోయిన్గా పేరు తెచ్చుకున్నాక మరో భాషలో ఎంట్రీ ఇచ్చి అక్కడ సైతం హిట్స్ ఇచ్చి పాన్ ఇండియా హీరోయిన్స్గా మారుతున్నారు. ప్రస్తుతం ఉన్న స్టార్ హీరోయిన్లందరూ ఇంట గెలిచి రచ్చ గెలిచినవారు కొంతమంది.. అయితే రచ్చ గెలిచి ఇంట గెలిచినవారు మరికొందరు. ఇక ఇప్పుడు ఇంట గెలిచిన ఒక హీరోయిన్ రచ్చ గెలవడానికి బయలుదేరింది. ఆమె మహానటి కీర్తి సురేష్. ఈ ఏడాది దసరా సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ హిట్టు అందుకున్న కీర్తి సురేష్ తాజాగా బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల జవాన్ సినిమాతో బాలీవుడ్కి ఎంట్రీ ఇచ్చిన అట్లీ తన తర్వాత సినిమా కూడా బాలీవుడ్ హీరోతోనే ఉండనుందని సమాచారం. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్తో అట్లీ ఒక సినిమ చేయనున్నాడట. ఇక ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్గా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. దీనికోసం అమ్మడు చాలా కష్టపడుతుందని తెలుస్తుంది. ఇప్పటికే ఆమె అట్లీతో కలిసి ఎన్నోసార్లు కనిపించింది. దీంతో ఈ వార్తల్లో నిజముందని అభిమానులు చెప్పుకొస్తున్నారు. ఇక జవాన్ తర్వాత నాలుగు నెలలు గ్యాప్ తీసుకున్న అట్లీ త్వరలోనే ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రకటించనున్నాడట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.